శృంగారగ్రంథమాల—3.

శ్రీః

శృంగార మల్హణచరిత్ర

PANDIT, V. R. COLLEGE
NELLORE

ఎడపాటి

ఎఱ్ఱన మహాకవి

విరచితము

ప్రకాశకులు:

జి. యస్. శాస్త్రి అండు కో.,

మద్రాసు

సర్వస్వామ్యసంకలితము

ప్రథమముద్రణము

లండన్ రాయల్ యెడిషన్

వెల రు. 2-0-0

చెన్నపురి:

ఆంధ్రపత్రికా ముద్రాలయమున

ముద్రితము—1927

పుష్పగంధి

పీఠిక

బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు సంపాదించి ప్రకటించిన ప్రబంధరత్నావళిని బరికింతుమేని యెన్నియేని ప్రాచీనప్రబంధరత్నములు తెలుఁగుబాసకుఁ బెట్టని తొడవులై విలసిల్లియుండెడివని తెలియవచ్చెడిని. ఆయాప్రబంధములనుండి యందుద్ధృతములైన పద్యములు వానివాని యౌత్కృష్ట్యమును, కవితామాధుర్యమును వేనోళ్లఁ జాటుచున్నవి. ఆగ్రంథములు నామమాత్రావశిష్టములై యిపుడు లభింపకుండుటచే నాంధ్రవాఙ్మయమునకుఁ దీరనిలోటు వాటిల్లినది. విస్మృతప్రాయములయిన యట్టిగ్రంథరత్నములలో నొకటియగు నీమల్హణచరిత్రమున కేకైకమగుమాతృక యిటీవల మనభాగ్యవశమునఁ దెలుఁగునాట లభించినది. దీనికి

కృతికర్త

ఎడపాటిఎఱ్ఱనార్యుఁడు. గ్రంథావతరణికవలనను, ఆశ్వాసాంతగద్యములవలనను ఈతఁడు 'శివభక్తినిధి' యనియు, 'మంత్రి' (నియోగిబ్రాహ్మణుఁడు) యనియు 'కవితాభిజ్ఞుఁ' డనియు, 'కౌండిన్యకులోద్భవుఁ' డనియు, కృతిపతికిఁ 'గడుఁగూర్చుబంధు' వనియు, 'ఎడపాటిపురాధిపుఁ' డనియు (ఎడపాటికిఁ గడణము కావచ్చును.), 'సోమయామాత్యుని

పుత్త్రిఁ' డనియుఁ దెలియవచ్చుచున్నది. ప్రబంధరత్నావళియం దీతనియింటిపేరు 'పెదపాటి' వారని కలదు. 'పాటిగలట్టి మేటి యెడపాటిపురాధిప యెఱ్ఱనార్య' అనునిందలిపద్యమున 'ఎడ' యనుచోట 'పెద' యున్నను పద్యము సరిపోవును. కాని ఆశ్వాసాంతగద్యములయందు సైత మిందు 'ఎడ' అనియే యున్నది. పెదపాడు* కృష్ణామండలమున ఏలూరునకుసమీపమున నున్నది. 'ఎడపాడు' ఎచ్చటనున్నదో! ఈసంశయమునుదీర్ప నుపలబ్ధము లగు నాధారములు చాలవు.

కృతిపతి

ఈగ్రంథమునకుఁ గృతిపతి చుండి కాచనమంత్రి. ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు; సోమాంబారామయామాత్యుల పుత్త్రుఁడు; శివభక్తిపరుఁడు. ఎఱ్ఱనార్యుఁ డీతని ఘనసంపద్వైభవోపేతుఁ డనియు, సౌదాతయనియు, బంధుప్రియుఁడనియు, కవిపండితపోషకుఁడనియు, యోధాగ్రేసరుఁడనియు, దేశాంతరాస్థానకవివరవర్ణనీయగుణగణుఁ డనియు వర్ణించినాఁడు. మఱియు నీతని 'చుండిపురపాలక', 'చుండిపురాధిప' అనియు, కొండొకచో 'చుండిస్థలగ్రామణి', 'చుండిస్థలకరణచంద్ర' అనియుఁ బేర్కొన్నాఁడు. 'చుండి' నెల్లూరుమండలమున నెల్లూరుపురమునకుఁ జెంతనున్న యొక చిన్నసంస్థానము. దీని నైదాఱుశతాబ్దములనుండి బ్రాహ్మణులుపరిపాలించినట్లు తెలియ

---

* ప్రబంధరత్నావళిపీఠిక — పే. ౮.

గాదు. కావున కృతిపతి చుండిసంస్థానమున స్థానికముగ నుండి సంస్థానకార్యములను జక్కఁబెట్టుచు మంచి పలుకుబడి గలిగి పేరుగాంచి యుండవచ్చును.

కృతి రచనాకాలము

కవి తానీప్రబంధమును శ్రీకృష్ణదేవరాయలకాలముననే రచియించి రాయని కేకారణముననో యంకితము సేయక యీ కాశనమంత్రికిఁ గృతి నొసంగినట్లు

"ఉ. ఇట్టిమహాప్రధానపరమేశ్వరమూర్తివి గాన నీవు చే
పట్టితి మేలు చుండిపురపాలక, కాశనమంత్రిచంద్ర, ముక్
కట్టిగఁ గృష్ణరాయజనకాంతున కీయక దాఁచినట్టి యూ
రట్టడియైన యొక్కకవిరాజిత సుల్హాణకావ్యకన్యకన్."

అని చెప్పికొన్నాఁడు. ప్రబంధరత్నావళిని సంధానించుటకు సాధనములగు రెండుగ్రంథములలో నొకటియగు ప్రబంధరత్నాకరమునఁ బెదపాటి జగన్నాథకవి యీమలహణచరిత్రమునందలి పద్యముల నుద్ధరించియుండుటచేతను, అందాఁదు చేర్చినకవులలో మాదయగారి మల్లయ, తెనాలిరామలింగయ యర్వాచీనులగుటచేతను, ఎఱ్ఱనార్యుఁ డిందుఁ గృష్ణదేవరాయలకుఁ బూర్వులు, సమకాలికులు నగు కవులనే వినుతిచేసియుండుటచేతను ఇది శ్రీకృష్ణదేవరాయలకాలమున (క్రీ. శ. ౧౫౦౦ ప్రాంతముల) రచియింపఁబడినదని తేలుచున్నది.

ఎఱ్ఱనార్యుని యితరకృతి

ప్రబంధరత్నావళియందు 'కుమారనైషధము' అను కృత్యంతరముగఁ బేర్కొని యందలిపద్యములను గొన్నిటిని జగన్నాథకవి చేర్చినాఁడు. మలహణచరిత్రమున నెఱ్ఱన తాను 'సరసకవితాచతురుఁడ' ననిమాత్రము చెప్పికొనెను గాని యితరకృతిని రచియించినట్లు చెప్పలేదు. 'కుమారనైషధము' నందలి యీపద్యము లిందలి పద్యములకంటెఁ బ్రౌఢములుగఁ గానుపట్టుచున్నవి. ఆకృతిని దీనికిఁ దరువాత రచియించినాఁడేమో?

మలహణచరిత్రము

ఇందలి యితివృత్తము శివభక్తిమాహాత్మ్యప్రతిపాదకమయినది. కథానాయకుఁడు సుప్రఖ్యాత సంస్కృతకవియగు మలహణుఁడు. కథానాయిక పుష్పగంధియను వేశ్య. ఈకథ పాల్కురికి సోమనాథకృత మగు పండితారాధ్యచరిత్రమునఁ గలదు. అం దీవిధముగ నున్నది:

“శివభక్తుఁడు, కవిపుంగవుఁ డగు మలహణుఁడనువాఁ డొక వేశ్యను బ్రేమించి దానిని గూడియుండెను. మాయలమారియగు సానితల్లి వారిపొందున కిచ్చగింపక యాతనిఁ బడఁదట్టి పోఁద్రోలి కూఁతు నొకమండలాధిపతికిం గూర్చెను. మలహణుఁడు వేశ్యావియోగమును భరింపఁజాలక, దానిని మఱలఁ బొందు మార్గమునుగానక మిగులఁ బొక్కుచు దాని పలుకులనైన విని కొంత మనశ్శాంతిని బడయవచ్చునని తలఁచి యొకచీకటిరేయిని

దాని కేళీమందిరద్వారమునొద్దకుఁబోయి నిలిచియుండెను. క్రొత్తవిటుకానికడఁ బోగులుచుండిన వేశ్య వెలుపలికి వచ్చి యట మలహణు నునికి యెఱుఁగక పుక్కిలించి యుమిసెను. ఆ యెంగిలినీ రక్కడ నిలిచియున్న మలహణునిపైఁ బడెను. ఇంతలో మిన్ను మెఱయ నావెలుఁగున నతనిఁ గుర్తించి యా భోగముదాన వగచి చెంతకుఁబోయి కౌఁగిలించుకొని యాతని యూఱడించెను. మఱియుఁ దను యిష్టార్థమును బడయ శివునిఁ బ్రార్థింప నాతనిఁ బురికొల్పెను. అంత వా రిరువురు శివాలయమును జేరిరి. అచట వేశ్య మలహణుని పిఱుదాని కౌఁగిలించి నిలిచియుండెను. అపుడు మలహణుఁడు భక్తిమీఱ "కాంతాకచప్రచయ" అని ప్రారంభించి ముప్పదియాఱు శ్లోకములతో శివుని స్తోత్రముచేసెను. శివుఁడు మెచ్చి యాయిరువురకును, వేశ్యమాతకును శివలోకము ననుగ్రహించెను"

ఈకథనే ఎఱ్ఱన యిట్లు మార్చి పెంచి ప్రబంధముగా రచియించియుండవచ్చును. మఱియు నిందు జాతి నీతిగల వేశ్యల పొందువలన హానికలుగదనుటకు దృష్టాంతముగాఁ జెప్పిన శ్వేతునికథయుఁ బండితారాధ్యచరిత్ర (ద్వితీయప్రకరణము) యందున్నదియే. అదియు నిట గొంత మార్పునుగాంచి వెలసినది.

ఇది శివభక్తిప్రధాన మగు గ్రంథ మయినను నాయికానాయకుల విప్రలంభసంభోగశృంగారము లంగములై యిం దందముగఁ బెంపొందినవి. వేశ్యలమాయలు, వలపుకత్తెలు పురుషులను దమవలలో వైచికొను నుపాయములు చమత్కారముగ

వర్ణితములైనవి. ధనదత్తుని (కోమటిసెట్టి) మాటలు, చేష్టితములు నవ్వును గొల్పుచుండును. ఆయాయిపట్టుల నాయాయి విషయములంగూర్చినవర్ణనము లిందు స్వభావోచితములుగ నలరారుచున్నవి. కవితావైభవమున నీగ్రంథ మాంధ్రభోజుఁడగు కృష్ణరాయలకాలమున వెలసిన యితర సరసప్రబంధములకుఁ దీసిపోవక సహృదయహృదయంగమముగ నున్నవి. 'తినఁబోవుచు రుచులెన్న నేల!' సహృదయు లాస్వాదింపనున్న యీ రసవత్ప్రబంధ మాధుర్యమునుగూర్చి యిట హెచ్చుగ ముచ్చటింపఁ బనిలేదు.

మాకు లభించిన మాతృక యొక్కటియే యగుటచేతను, అదియు శిథిలమై, దోషభూయిష్ఠమై యుండుటచేతను ఈ గ్రంథము నింతకంటె నిర్దుష్టముగ ముద్రింపఁజాలమికి మమ్ము మన్నింపఁ బండితుల వేఁడెదము. చివికి చెదలుపాలగుచున్న ప్రాచీనప్రబంధరత్నముల నుద్ధరించి యిట్లు సుందరముగఁ బ్రకటించుటకుఁ బూనుకొన్న మా కాంధ్రలోకము సాదరభావముతోఁ బాసటయై మున్ముందు నితోధికభాషాసేవకు మమ్ముఁ బురికొల్పుఁగాక యని విశ్వసించుచున్నాము.

మాకుఁ గోరినవెంటనే తమకడనున్న మాతృకను బంపిన కొనని గ్రామనివాసులు శ్రీ శ్రీపతి పండితారాధ్యుల శరభశాస్త్ర్యయ్యవార్లంగారికిఁ గృతజ్ఞతాంజలులనర్పించుచున్నాము.

ప్రభవ జ్యేష్ఠ శుద్ధ
పూర్ణిమా
సౌమ్యవాసరము.

గంటి సూర్యనారాయణశాస్త్రి,
సంపాదకుఁడు.

శ్రీః

శృంగార మల్హాణచరిత్ర

ప్రథమాశ్వాసము

శ్రీ లలితంబు సానునయ
శీతగుణంబును జారుపాదశే
ఖాలసనంబుఁ జన్నుఁగవ
గట్టితనంబు నితంబశోభయుఁ
బోలును గౌరి తండ్రిబడిఁ
బుట్టినదంచు హసించు శంభుఁ డే
వేళను జుండి కాళునకు
వేడుక నీవుతఁ గామితార్థముల్.

ఉ. శ్రీరమణీమనోహరుఁ డ
శేషసుర స్తవనీయమూర్తి శృం
గారరసాధినాయకుఁడు
కామినులం బదియాఱువేల ని

చాఘ్రరతి చేంగర్ణొన్నం డని
శేంబు సుభాశ్వాదిఁ జేయుఁ గాయని
మారుని జూచెరామయుడు
మాటుని గాళిన మంత్రి చేఖునన్.

ఉ. “అంబుజసూతి, నిప్పు ఘున
నానతి ప్రేవ్వు నాదు వీణ సా
నంబున నాట్యమూ”నుచు
వాణి హసంబు నాదినా బ్లోలు వి
త్యంబును సామగానముల
సభ్యగనంబు బాడిదుధారా నె
య్యాంబున సంగీతాళిను
రాయుని నాగుచేయుఁ గాన్ప్రాణన్.

ఉ. నిండి మహామునిస్వరాలు
నిర్జరకోటులం జూమమనెంగాఁ
దుండమున రాగ నవాక్రొని
తోరపుఁ బంపులెవిరిచి నటులున్
దండిగఁదులను మొంది పవి
దంప్రుణార్హ ప్రమదంబుఁ జేయు నే

దశముఖుండను దానవపుర
ధాముని గూల్చిన ధన్యుఁ జేయుతకా.

సీ. దంతకాంతినితాంతధావళ్యములైన
ధౌతవస్త్రములు ముత్యాల యుర్లు
కలశాబ్ధిఁ బుట్టి పుష్కరమునఁ జొచ్చి
ము నమస్కారోదేయ మగునిలిపోకలు
నేరజాస్త్రప్రాణవిద్యల కొనగల్గు
నాగకెరలు గలువారి కనికిచిలుక
అమలినరత్నకిరీటభాసురమైన
బంగారు రెన్నుట నలుకులుగోటు
ప్రాణనవన్నెల సొమ్ముల ధరించి
గాఁగ నిండారు నమ్మెరా సమ్మోహన
వారి కెప్పు నేయు నపుడు వానైన్య భగవాను
నాయకుఁ డీ ... ప్రత్యగా దు.

సీ. కలశాబ్ధిరాజకన్యకలఁ బుట్టిన దేవి
వాసుదేవుని రాణివాసము న్యా
ననజాస్య మృందు నమ్మీస్త్రీయాగు
శ్రీదేవి కాంక్ష మానసమున

లోకమాత యనంగ లోకత్రయంబునఁ
జెలఁగి యేదేవి ప్రసిద్ధయయ్యె
నఖిలసంపదలు నింద్రాదుల కేదేవి
కడకంటిచూపునఁ గలుగుచుండు
వికసితాంభోజ మేదేవి వీడుపట్టు
అట్టి శ్రీదేవి కరుణఁ జేపట్టి యొసఁగు
భాగ్య సౌభాగ్యవైభవప్రాభవములు
నెల్లపుడుఁ జుండికాళమంత్రీశ్వరునకు.

మ. తెలియంగా నట నీదుమస్తకమునం
దేకాదు భావింప నీ
నిలువెల్లన్ నటలంచు నాత్మవిభు నెం
తే నేర్పుతో నవ్వ నె
చ్చెలి కంతంతకుఁ గన్నునన్నఁ బ్రమద
శ్రీ నించు గౌరీవధూ
తిలకం బీవుతఁ జుండికాళునకుఁ బ్రీ
తిన్ భాగ్యసౌభాగ్యముల్.

ఉ. శంభుజటాటవీతటవి
శంకటసింధుతలప్రఘుంఘుమా

రంభవిజృంభితధ్వనిఘు
రంధరభూరితర ప్రబంధవా
గ్గుంభుల నాత్మలోఁ దలఁతుఁ
గూర్మిని మాఘ్వాణ కాళిదాసులన్
దంభమయూరమాఘవర
దండి ముఖాదిమసత్కవీంద్రులన్.

చ. వినుతు లొనర్తు నాంధ్రసుక
విప్రభు నన్నయభట్టుఁ దిక్కయ
జ్వను శివదేవు భాస్కరుని
జక్కన నాచనసోము సర్వదే
వుని భవదూరు వేము నల
పోతనఁ బిల్లలమఱ్ఱి వీరభ
ద్రుని శరభాంకు వీరకవి
ధూర్జటిఁ గేతన భట్టబాణునిన్.

క. వెండియు నాదృతమతినై
నిండుమనంబునను దలఁతు నిఖిలధరిత్రీ
మండలవిశ్రుతకవితా
ఖండయశోనిధులఁ బేరుగల సత్కవులన్.

క. చెలరేగి యంతకంతకుఁ
జలమున వాఁదడవఁ గుకవి సత్కవి యఁగునే
యిలలోన నెంత బలిసినఁ
జెలఁగి వరాహంబు గంధసింధుర మగునే?

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును సత్కవికీర్త
నంబును గుకవినిరసనంబునుం జేసి నవరసభావ
బంధురంబుగా నొక్క ప్రబంధంబు రచియింపఁ
దలంచియున్న సమయంబున.

సీ. ఏమంత్రినునుఁజూడ్కి ధీమదాశ్రితదైన్య
తామిస్రమునకు నైందవకరాళి
ఏమంత్రియాజ్ఞప్తిసామంతసీమంతి
నుల కొప్పు విరుల కగ్గలపుగాలి
ఏమంత్రివితరణం బినసూనుఖేచర
ప్రకటదానప్రౌఢిఁ బరిభవించు
నేమంత్రికీర్తి శైలేంద్రకన్యాధీశు
కంఠహాలాహలాంకంబు గప్పు
నతఁడు నేపాళ కురునిషధాంగవంగ
గౌళగాంధారమగధకొంకణవిదేహ

నృప మహాస్థానకవివర్ణనీయగుణుఁడు
చుండిరామయకాఖ్యుఁ డఖండయశుఁడు.

సీ. కనకాంబరముల శృంగారించి మించిన
మహనీయనవరత్నమంటపమున
ఘనసారచందనకమనీయవాసన
లఖిలదిక్కులయందు నలమికొనఁగఁ
గవిగురు శేషవాక్కాంతాధిపులఁబోలు
సత్కవిశ్రేష్ఠులు పార్శ్వములఁ జెలఁగఁ
దుంబురునారదాదులఁ గెల్వఁజాలినఁ
గాయకు లగ్రభాగముల మెఱయఁ
కనకనవనవమాణిక్యఘటితభూష
ణావళులకాంతి సభికుల నావహింపఁ
గొలువు కొలువయి సాహిత్యగోష్ఠిఁ దగిలి
సన్నుతోదారుఁ డానేత నన్నుఁ జూచి.

క. "శివభక్తినిధివి మంత్రివి
కవితాభిజ్ఞుఁడవు నిత్యకారుణ్యమహో
త్సవుఁడవు కౌండిన్యకులో
ద్భవుఁడవుఁ గదఁ గూర్చినట్టి బంధుఁడ వనఘా!

ఉ. పాటిగలట్టి మేటి యెడ
పాటిపురాధిప, యెఱ్ఱనార్య, నీ
సాటిగఁజెప్పినట్టి కృతి
సాటువవయై విలసిల్లుఁగా కిటఁ
జాటుచు హీనమానవుల
చాటునమాటున వ్యర్థకూటకా
ర్భాటకథల్ వినంగ నగు
బాటగుఁగాక రుచింపనేర్చునే?

క. మలహారుభక్తులలోపలఁ
బాలుపుగ నుతికెక్కి జగతిఁ బూజ్యుండగు నా
మలహణుకథ నాపేరిటఁ
జెలువుగ నంకితముచేసి చెప్పఁగవలయున్.

చ. అనుచుఁ బసిండికోరఁ బ్రియ
మారఁగఁ గప్రపువీడియంబు గాం
చనమణిగంధసార ఘన
సారవిభూషణవస్త్రసంపదన్
దనిపిన నాత్మలోపల ము
దంబు వహించుచు నాప్రధాన చం

ప్రసాదను భక్తిశ్లోకం గ్రంథి
నూర్నగతిఁ గ్రథియింపఁ బూనితిన్.

ఉ. ఇట్టిమహాప్రధానకర
మేశ్వరమూర్తివి గాన నీవు చే
పట్టితి మేలు చుండిపుర
పాలక, కాళిదమూర్తిచంద్ర, ముక్
గట్టిగఁ గృష్ణరాయజన
కాంచన కేయూర దాఁచినట్టి యా
రట్టడినైన యల్లసాని
పాటిత మ్మహాకావ్యకన్యకన్.

ఉ. ఇమ్మహిఁ గొప్పమంత్రులు న
నేకులఁ జూచితి నేము వారు మో
దమ్మున నిచ్చినట్టి ధన
ధాన్యయుతంబగు దొడ్డయీవియున్
నమ్మతిఁ గాదు నీవొసఁగు
సారపుఁ గర్పూరపేటికలు
గ్రావ్యాగుఁ జుంబితపాలక
యాకర, కాళిదమూర్తిశేఖరా!

ఉ. ధన్యతఁ జుండికాళన, యు
దారయశోఙ్గన నిన్నె కాని నే
నన్య మెఱుంగనంచుఁ గల
శాంబుధిఁ దానముఁ జేసి రాజమూ
ర్ధన్యులముందటన్ దగఁ బ్ర
తాపశిఖిం ధరియించి భోగిరా
జన్యశిరంబుఁ బట్టి జల
శాయిపదంబులు ముట్టి మేల్గనన్.

సీ. తనసముద్ధతకీర్తి దశదిశావిశ్రాంత
దంతిదంతములతోఁ ద్రస్తరింపఁ
దనమనోహరమూర్తి తరుణతాహంకార
మానినీజనముల మరులు గొల్పఁ
దనదానవిస్ఫూర్తి ధనరాజసంతాన
చింతామణిశ్రేణి సిగ్గుపఱుపఁ
దనవాగ్విలాసంబు దందశూకాధీశ
దేవేంద్రగురువుల నేవగింపఁ
బరగు సురసరిదురుతరబహుతరంగ
నివహఘుమఘుమరవసమనినదసుకవి
ఫణితవరగుణమణిగణాభరణశాలి
చుండిరామయకాళఁ డఖండయశుఁడు.

ఉ. చెంపల గంధముల్ మెఱుఁగుఁ
జెక్కుల నొత్తిన మన్మథాంకపుం
గెంపులు వీటికావిహిత
కృత్రిమరాగము కంటి యెమ్మెలుల్
మంపుగొనంగఁ గ్రమ్మఱు కు
మంత్రులఁ జూచిన రోఁతమాను ని
ష్కంపనుఁ జుండిరామవిభు
కాళనఁ జూచినయర్థికోటికిన్.

సీ. సంపూర్ణచంద్రుఁ డీసరసుఁడు కాళన
వివరింప రోహిణి విస్సమాంబ
కందర్పుఁడయ్యె నీకాళనామాత్యుండు
విశ్రుతరతిదేవి విస్సమాంబ
గంగాకలాపుఁ డీకాళనామాత్యుండు
వినుతపార్వతిదేవి విస్సమాంబ
కలశాంబురాశి యీకాళనామాత్యుండు
విమలభాగీరథి విస్సమాంబ
యవని ననుకూలదాంపత్య మగునటంచు
నఖిలజనములు వినుతింప నతులమహిమ

మంత్రి రామయ కాళనామాత్యచంద్రుఁ
డనఘ విస్సాంబ నుద్వాహమయ్యె నెలమి.

సీ. పరకాంతఁ జూడఁడు పైత్రోవఁ జూచెనా
వర్ణించు మఱి కానివావిగాను
తలఁచు మాటాడఁడు తగుచోటనాడెనా
యబ్రహ్మపదము శిలాక్షరంబు
తర మెఱుంగక యీఁడు తగ మెచ్చియిచ్చెనా
చాలు నర్థికి జన్మజన్మములకు
మనసీక నిల్పఁడు మది నిచ్చి నిల్పెనా
యది విభీషణుపట్ట మచ్యుతంబు
రక్ష రాష్ట్రమునకును శ్రీరామరక్ష
యాజ్ఞ సుగ్రీవునాజ్ఞగా నడఁచె రిపులఁ
బుణ్యవంతుండు సద్గుణభూషణుండు
చుండిరామయకాళఁ డఖండయశుఁడు.

షష్ఠ్యంతములు

క. ఈదృశగుణజలరాశికి
శ్రీదేవీవరతనూజ శృంగారునకున్

భూదానభార్గవునకును
మా దేవీవరవిభూతిమహామాధ్యునకున్.

క. బంధురవిక్రమశాలికి
సింధుగభీరునకు శేముషీధిషణునకున్
బంధుప్రియునకు నీతియు
గంధరునకు శంభుభక్తికలితాత్మునకున్.

క. యోధాగ్రేసరునకు నుత
రాధేయసమానదాన రసికాగ్రణికిన్
భూధరరిపువిభవునకు న
సాధారణ ధైర్యశౌర్యసద్గుణమణికిన్.

క. అద్రీంద్రధైర్యునకు స్వా
మిద్రోహరగండనవసమీరబలునకున్
రుద్రాక్షభూతిభూషణ
ముద్రాంకునకున్ ప్రధానమూర్ధన్యునకున్.

క. దుస్సంగదూరునకును న
భస్సింధుసమానకీర్తిభరితాంకునకున్
నిస్సీమభూప్రదాతకు
విస్సాంబాధవున కఖిలవిద్యానిధికిన్.

క. శ్రీమంతున కఖిలకళా
ధామునకును గీర్తినిధికి ధర్మాత్మునకున్
సోమాంబాతనయునకు మ
హామహునకుఁ జుండికాళయామాత్యునకున్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా యొనర్పం
బూనిన మల్హణచరితం బను మహాప్రబంధ
మునకుఁ గథాక్రమం బెట్టిదనిన:

సీ. కువలయకమలాభినవమనోజ్ఞం బయ్యు
బంకజీవనపరిప్లవము గాక
ఘనసారపున్నాగకమనీయ మయ్యును
కితవదుష్కానకసంయుతము గాక
సాధుదానప్రౌఢిమాధవం బయ్యును
విశ్రుతఖరసమన్వితము గాక
రాజితోత్తమజాతిరత్నాంకితంబయ్యు
శృంగారకూటదూషితము గాక
వరసరోవరచయమును వనచయమును
నృపచయంబును దివ్యమంటపచయంబు
నెలమిఁ దనుబోలెననఁ బొగడ్తలు వహించె
భువనసారంబు కల్యాణపురవరంబు.

గీ. కలితకైవల్యకల్యాణకటకమనఁగఁ
గామితార్థైకకల్యాణకటకమనఁగఁ
గమలసదనాంఘ్రికల్యాణకటకమనఁగ
ఘనతగాంచెను కల్యాణకటక మపుడు.

చ. గములుగఁ బద్మరాగములఁ
గమ్రమరీచులు చౌకళింపఁగాఁ
గమలవనంబు లెన్నఁడు వి
కాసముఁ గుందవు వజ్రమౌక్తికా
సమరుచిచంద్రికన్ గుముద
షండములున్ గసుగందకుండు నాఁ
గొమరగుదివ్యరత్నమయ
గోపురవైభవ మెన్న నేటికిన్?

క. కురువిందవజ్రమయగో
పురదీప్తులవలనఁ బ్రొద్దు పోకల్ రాకల్
పరికింప నరిది యయ్యెను
సరసిజకైరవవికాససంపదఁ దెలియున్.

క. తలమెత్తి చూచినప్పుడు
తలవంచినయపుడుఁ దెలియు వైనతశ్రేణిలోఁ

కులవార్త లనఁగ వినుతికి
నలవియె పురికోటపాడవు నగడితలోఁతుల్.

క. దైవతమూర్తులు తేజో
వైవస్వతజనకు లేకవదనబ్రహ్మల్
పావనచారిత్రులు పుం
భావసరస్వతులు పురముబ్రాహ్మణులెల్లన్.

క. వారణవారణసత్త్వలు
శారద శారదవిలాస సమధికకీర్తుల్
మారుత మారుతవేగులు
మారనిభుల్ పురమురాకుమారకు లెల్లన్.

క. జలనిధి రోహణశైలము
మలయాద్రిఁ గనకశిఖరి మఱపించిరి యు
జ్జ్వలరత్నచందనశ్రీ
నలరెడు భువనైకవశ్యు లప్పురివైశ్యుల్.

క. బలభద్రులు శాత్రవన్రస
దళ దళనోన్నిద్రు లమితదానమరుద్రుల్
లలనాభద్రులు కలఁగని
యలఘుసముద్రులు సముద్రశూద్రకులెల్లన్.

క. పటులాడింతురు సింహాముఁ
బెటపెట బెబ్బులులపండ్లు పెఱుకుదురు మహో
త్కటదంతిఁ గూలఁద్రోతురు
పటుసమహోద్భటులు వీరభటు లవ్వీటన్.

క. పిడికిట నడఁగెడు నడుములు,
సడిఁగాఁగిలిఁగొనని గుబ్బచన్నులు, చేరల్
గడచు తెలిగన్ను లవ్వరి
పడఁతులకుం గాక కలదె పడఁతుల కెందున్.

క. గళదండతుండగండ
స్థలదృఢమదకాండ భద్రదంతులు చెలఁగుజ్
బలువిడి సెలయూటలతో
నలరెడు నలకొండ లనఁగ నప్పురిలోనన్.

క. వరజవసంపద నప్పురి
తురగంబులఁ బోలలేని తుందుడుకున నీ
ధర నడువనోడి యప్పుడు
నరుగు నభంబున వితేజులై రవితేజుల్.

క. మోపులు గైకొని యమృతపుఁ
దీవుల కెడఁబడిన తరఁగ తెఱఁ గంభోధుల్

తేపులు మాపులు నప్పురి
వాపుల చలిగాడ్పులాని వాపుల వదలున్.

వ. మఱియు నప్పురంబు సత్యలోకంబునుంబోలెఁ జతురాననాధిష్ఠితంబై, వైకుంఠపురంబునుం బోలెఁ బురుషోత్తమావాసంబై, కైలాసంబు నుంబోలె సర్వజ్ఞాభిరామంబై, అమరావతి యునుంబోలె మఘవద్విజితంబై, అలకా పురంబునుంబోలె ధనదవిలసితంబై, నక్షత్ర గ్రహామండలంబునుబోలెఁ గళానిధిశోభితం బై, వియన్నదియునుంబోలె లక్ష్మీసముదయం బై, మాతంగవిరహితంబయ్యు మదమాతంగ యుక్తంబై, భోగిదూరంబయ్యు ననేకభోగి భూషితంబై, అస్రుపాతంబు పురాణపఠన శ్రవ ణవేళయంద, చేలచలనంబు ధ్వజంబులయంద, పరవశత్వంబు రతిసమయంబులయంద, దీర్ఘ నిశ్శ్వాసంబు పారయోగులయంద, అన్యోన్య సంఘర్షణంబు యువతీస్తనంబులయంద, పాణి గ్రహణంబు వివాహంబులయందకాని తన యందుఁ బొనరవనంజాలి చక్కఁదనంబుకుఁ

జక్కటియు, మగతనంబులకు మగంటిమియు, సంపదల కింపును, యశంబునకు వశంబును, సౌఖ్యంబులకు సౌఖ్యంబును, విద్యలకు నాద్యంబును, విశ్వాసంబున కాదికారణంబును నగు నప్పురవరంబున:—

సీ. యజ్ఞదత్తుండను నవనీసురోత్తముం
డఖిలవేదంబుల నభ్యసించి
నవరసజ్ఞాతయై నవకళానిపుణుఁడై
సకలదేశంబులు సంచరించి
ధనరత్నవస్త్రవాహనతతు లొనగూర్చి
భాగ్యసౌభాగ్యవైభవము లెసఁగ
వనజలోచనఁ బుణ్యవతియను సాధ్విని
బరిణయంబై నిజబంధుజనము
నాప్తవర్గంబు మూదమంది యభినుతింప
నతిథిపూజలు సేయుచు నాగమోక్త
క్రతువు లొనరించి పెద్దల కరుణ గాంచి
నిండువేడుక దళుకొత్త నుండియుతఁడు.

క. నరకాంబుధిఁ బడి మునిఁగెడు
పురుషునకుం దెప్పగాదె పుత్త్రకుఁ డిలఁ "బు

స్నరకాత్త్రాయతి" యనిమెడు
పరమశ్రుతి దలఁపనైతి భావములోన

క. సంతానము ఇహపరమును
సంతానము పుణ్యలోకసాధన మర
సంతానము నిలహేతువు
సంతానము లేనివాని జన్మంబేలా?

క. సుతుఁ డుదయించినమాత్రనె
పితరుల దుర్గతులుదొలఁగుఁ బెరుఁగుచ
సుతుఁ డెంత చల్లనుండినఁ
బితరుల కతితృప్తిసేయుఁ బృథుతరలీ

క. పితరులసుగతికి మూలము
సుతుఁడ 'యపుత్రస్య నాస్తిసుగతి'
లతికామూలన్యాయము
పితరులకును సుతున కందు పేర్కొని

సీ. వరరత్నధనధాన్య వస్త్రసమృద్ధైక
సీమలు గలిగిన నేమిఫలము?
మణిహేమమయకుడ్యమంటప కమనీ
ధామముల్ గలిగిన నేమిఫలము?

శ్యాలకజామాతృసఖిమిత్ర బాంధవ
స్తోమంబుగలిగిన నేమిఫలము?
చామరాందోళికాఛత్ర సైంధవరథ
సామజంబులు గల్గి నేమిఫలము?
ఘోరసంసారసాగరసారనిబిడ
మధ్య నిర్మగ్నులైనట్టి మానవులకు
నకట దరిఁజేర్పఁ జెప్ప నైనట్టిసుతుఁడు
గలుగకుండిన నెంతటిఘనునకైన.

మ. అని యూహించుచు నమ్మహీసురుఁడుచిం
తాయత్తవృత్తి స్నతా
ననుఁడై పుణ్యవతీవధూతిలకముం
దానున్ నిజాంతర్గృహం
బునఁ గమ్మ్రాయకభోజ్యవస్తువితతుల్
భుంజింపగానీక యి
చ్ఛనజస్రంబును వత్సకాంక్షలను బ
శ్చాత్తాప సంయుక్తుఁడై.

మ. ఉపవాసంబులు సత్యధర్మమహితో
ద్యోగాదికృత్యంబులున్

CENTRAL LIBRARY

జపముల్ విప్రకుటుంబభోజనము

శాంతుల్ పయస్సత్రముల్

తపముల్ దైవతపూజనక్రియలు

ర్థస్నానముల్ దానముల్

విపరీతప్రతిబంధమోక్షణవిధుల్

వేమాఱుఁ గావించుచున్.

సీ. బహువిధస్తోత్రముల్ పఠియింపఁ

బాలుపరి నోర్లెల్లఁ బొరట

మొగి వేల్పులకుఁ జాఁగి మ్రొక్కఁగం

బొప్పక నొసలెల్లఁ బొగసుగ

ధరఁ బ్రదక్షిణములు దిరుగంగఁది

నెల్లవెంటలను గాళ్లీచపో

విధులకై ధనములు వెచ్చింపవెచ్చి

జెలువేది జేయెల్ల జెకటయ

బూని యుపవాసములచేతఁ బొగి

కోలుకొనలేక యొడలెల్లఁ గ్రుస్సి

చాలు నన్నింట డెందము చల్లన

నింక నేమిటఁ దోఁడెసఁ గెట్టుమను

గీ. సురభిపాదుగున దుగ్ధముల్ దొరకుఁగాక
తవిలి యున్నె యజాగళస్తనము లొడియ
సిశ్వరేశ్వరుకృపఁ గోర్కు లెసఁగుఁ గాక
యితరకృత్యంబులందెల్ల నేల కలుగు ?

వ. అని తనవృత్తాంతం బాధర్మపత్ని కెఱుంగఁ
జెప్పి తా నొక్కరుండ పురంబు వెలువడి వచ్చి
వచ్చి యఖిలజనానందమయి యవసరంబుల
నుత్ఫుల్ల మల్లికా వకుళ కేతకీ కుటజ పాటలీ
పున్నాగ పరిమళామోద పరిప్రాత పరిశ్రమ
పథికజనానుమోదంబును, విచ్ఛిన్న స్వచ్ఛ
గుళుచ్ఛ నిష్ప్యూతమరందబిందు ధారానందిత
తుందిలనటదిందిందిరమాలికాసందోహక్రియా
ఝుంకారంబును, ఉన్మదశుక శారికా కేకికలరవ
కలకంఠకోమలతరంగిత మేదురనాద మాధురీ
ధురీణతామానంబును, బిసగ్రసనకౌతుకకల
హంస సంకుల క్రేంకారగుంభితవిచరత్కిన్నర
మిథునమధురగానంబును, సహకారకదళీపనస
ఖర్జూరద్రాక్షానారికేళబిల్వజంబీరమాతులుంగ
ఫలసమిత్కుశాయాత మునికుమారనిరంతరం

బును నగు వనాంతరంబున నొక్క వ
చ్ఛాయం దవం బున్న కపింజలముని
యాశ్రమంబుఁ జేరంజని.

సీ. తుండముల్ నిమురు భేరుండముల్ శర
బాము భేకములకు బాముఁగడపు
నాగముల్ హరుల పన్నాగముల్ గని
ముంగి రమ్మను ఫణి ముంగిటికిని
పులిపాలఁ ద్రావించు బులిపాల మ్మృగిపి
పిల్లితో నెలుక దంపిల్లియాడు
తోడేలునకు మేఁత తోడేలు చెంబోతు
పులుగు వెట్టును డేగ పులుగునకును
కారుపోతులఁగని యాడు కారుహాయఁము
కొండగాఁ జూచుఁ గీశంబు కొండగొఱి
పికముపన్నదు కాకంబు పికముతోడ
జాతివైరంబు లుడిగి తజ్జాతి నిట్లు
లెనసి కూడుండు ప్రాణు లమ్మునిక

వ. ఇట్లున్న యమ్మునితపోమహిమకు నిచ్చ
చుఁ జేరంజని సాష్టాంగదండప్రణామంబు

చరించినం జూచి యమ్మానీంద్రుం డతనిరాక మానంబున నెఱింగి నీమనోరథంబు నఫలంబ య్యెడు నిక్కడఁ దపంబాచరింపుమని యను జ్ఞయిచ్చిన నయ్యాజ్ఞ దత్తుండును దదుపదిష్టమా ర్గంబునఁ దపస్సాధనంబులొనగూర్చుకొని యం దంబున నపరనందీశ్వరుహృదయారవిందంబు నఁ బొందుపఱిచి ఫలాహారపర్ణాహారపవనా హార పరిహృతాహారుండై పరమతపోనిష్ఠ వాటించుచున్న సమయంబున నప్పరమేశ్వ రుండు ప్రసన్నుండైనం బ్రణమిల్లి యిట్లనియె.

సీ. కరిముఖజనకాయ కనకాద్రిచాపాయ
మరుసంహారాయ నమశ్శివాయ
కుండలికటకాయ గోరాజవాహాయ
మాధవాస్త్రాయ నమశ్శివాయ
శైలజాధీశాయ సనకాదివంద్యాయ
మధుపాంతకాయ నమశ్శివాయ
సోమార్కనేత్రాయ సురనదీజూటాయ
మంత్రభూషాయ నమశ్శివాయ

భక్తపరతంత్రహృదయాయ భవహరాయ
మాతృకావేష్టితాయ నమశ్శివాయ
సకలలోకాధినాథాయ శాశ్వతాయ
తే నమోస్తు మహాదేవ దేవ" యనిన.

మత్తకోకిలము :

"భూసురోత్తమ, యాత్మ మెచ్చితి
పుత్త్రు నీ కిదె యిచ్చితిన్
వాసవాదులు సన్నుతించెడు
వాని మత్ప్రియభక్తునిన్
రాసికెక్కు కులైకభూషణు
రమ్యకీర్తివిరాజితున్
ధీసమున్నతు సత్కళానిధి
దివ్యతేజు గుణాకరున్."

వ. అని సర్వేశ్వరుండు సంతానలబ్ధికై యొక్క
సంతానఫలంబు దయచేసినఁ బుచ్చుకొని కపిం
జలమహామునియనుమతంబునఁ బురంబున కరు
గుదెంచి తనధర్మపత్నియైన పుణ్యవతికి నొసం
గె నంతఁ గ్రమక్రమంబున.

సీ. పసిఁడిపుత్తడికిని బల్వాంగుముసుప్రగా
నిలిపినగతి మేను పలుకఁబాఱె
కస్తూరి లాంఛనగా నిడ్డ యమృతంపుఁ
గుంభద్వయంబనఁ గుచము లమరె
లలి దంపతులమోహలతికాంకురంబన
గరువపు నూగారు గానవయ్యె
తనయాభివృద్ధిచేతను లేమి యంతయు
బెడఁబాసెననఁగ నెన్నడుము వడఁకె
సుషమసంతానసౌఖ్యాప్తిఁ జొక్కి యాత్మ
నన్యముల రోయుగతి మది నరుచి వొడమెఁ
దనయ లావణ్యరసపూర్తి తైల మనఁగ
నంగనకు గర్భసంపద యందమయ్యె.

క. నవమాసంబులు నిండిన
యువతీమణి పుత్త్రుఁగాంచె నురుతరతేజు
భవకరుణామృతసాగర
భవవిగతకళంకకుముదబంధుఁడనంగన్.

క. పలికవలెఁ జూడఁగవలె
బాలకు నైదేండ్లు, బంటువలెఁ బెంచుచుఁ దా

నేలగవలెఁ బదియేఁడులు
వాలఁగ నటమీఁద సఖుఁడివలెఁ జూడఁదగుని

వ. అని యజ్ఞదత్తుండు పుత్త్రకునకు నుదయాది
కృత్యంబులు గావించి విద్యావిధియును బ్రాహ్మ
ణునొద్దఁ జదువంబెట్టిన నతండు.

సీ. అంగయుక్తంబుగా నామ్నాయములు రెండ
బల్లిపాఠంబుగాఁ బరిచయించె
బ్రహ్మాండశైవాది బహుపురాణంబులు
కరతలామలకంబుగా నెఱింగె
భాట్టవైశేషికప్రముఖశాస్త్రంబులు
నవగతంబులుగాఁగ నభ్యసించె
శుకులవ్యాసాదిదేశికుల తత్త్వార్థముల్
శోధించె నామూలచూడముగను
వాదవహ్నిజలస్తంభనాదు లరసె
నంజనాకర్షణక్రియ లలవిఁ గనియె
సరససంగీతసాహిత్యసరణిఁ దెలిసె
నఖిలవిద్యావిశారదుం డయ్యె నంత.

క. అన్నగరము వేశ్యాలలో
నెన్నంగా నొక్కబోటి యిల నన్నింటన్
మిన్నక నడిసన్నది యది
చెన్నలరుచునుండు మదనసేన యనంగన్.

క. ఆయక్క యెన్నినోములు
పాయక కడునోచి కన్న బాలిక కంతుం
డేయక దాఁచిన మోహన
సాయకమనఁ బుష్పగంధి సన్నుతి గాంచెన్.

క. మొలకచను మొనలు చెలువపుఁ
గళికలు చరణాధరోష్ఠకరతలములు కెం
దలిరులు కురు లలికులముగఁ
గలమోహనలతిక పుష్పగంధి యనంగన్.

క. నిలుకలు మన్మథునమ్ములు
ములుకులు విటజనులధైర్యమూలంబులకున్
.........విరహుల
కళికలు ధరఁ బుష్పగంధికన్నులతళుకుల్.

క. కులమును గుణమును రూపును
గలిగిన బాలికకు విద్య గలిగిన యేనిన్

తలపఁగఁ బసిఁడికి వాసన
కలిమియుఁ జెఱకునకుఁ బండుఁగలుగుటగాదే?

వ. మదనసేన విద్యానిధియను నాచార్యునొద్దఁ
దనముద్దుపట్టిం జదువంబెట్టిన నయ్యాచా
ర్యుండును;

సీ. బాలిక కక్షరాభ్యాసంబు గావించి
వర్ణక్రమంబుల వరుసఁ దెలిపి
బహువిధస్తోత్రముల్ పాఠంబు గావించి
వివిధకావ్యంబుల వినికిఁ జెప్పి
శబ్దప్రపంచంబుజాడ యెఱింగించి
సంధిసమాసాదిసరణిఁ జూపి
నాటకాలంకారనైపుణి సూచించి
చిత్రాశుకవితాప్రసిద్ధి గరపి
యఖిలశాస్త్రపురాణేతిహాసమహిమఁ
బ్రోడఁగాఁ జేయుటయు నంతఁ బుష్పగంధి
మలహణుఁడుఁ దానుఁ గూడి సమ్మద మెలర్పఁ
జింతనలు సేయుచుండ్రు నిశ్చింతతోడ.

క. సరికిని బేసికిఁ జదువుచు
నిరువురుఁ గవగూడి తిరుగ నేర్చిరి విద్యా
వరనీతి నాఁడు నాఁటికి
సరసైకజనానురాగసమ్మదలీలన్.

చ. పలుకయుఁ బుస్తకంబులును
బట్టుకొ యింటికిఁ బుష్పగంధి రా
మలహాణుతల్లిదండ్రులును
మచ్చిక రెట్టిగఁ గన్య వానితోఁ
జెలిమికి వచ్చె నంచు దయ
సేయుచు వారివచోనిగుంభనల్
పలుమరు నింపుతోఁ జెవుల
పండువుగా వినుచుందు రెంతయున్.

క. మలహాణునిం దమయింటికిఁ
బిలుచుకొ కొనిపోయి రత్నపీఠిక మీఁదన్
నిలిపి తగఁ బుష్పగంధియు
నలరఁగ సద్భక్తిఁ జేయ ననుమోదించున్.

క. ఆలోనఁ బుష్పగంధిని
జాలకుఁడను నటుని యొద్ద సాముస కిడెనన్

మేలైన నాట్యవిద్యయు
బాలిక తగనేర్చి రాజపాత్రం బయ్యెన్.

సీ. మొగవరి కట్టడ మొనవుకోలాటంబు
చొక్కంపు మురువులు చిక్కణీలు
దరవు బారబసు జేసి బహుళరూపు
బంధురగీత ప్రబంధవితతి
వరుసపద్య దేశిబంగాళంబుకంచి
కొరుతికట్టడబిందుకోటియ కాఁడు
పరశరాముఁడు వీరభద్రుండుకల్యాణి
చౌ.........మెకతాళి శబ్దమాది
దేశిశుద్ధాంగములయందుఁదీగబోఁడి
పటుతరంబుగ నిజపాదకటక యుగళి
కఖిలపాత్రమ్ములును బొమ్మలగుచు ప్రేలఁ
బూన్కి వహియింపఁ బొగడొందెఁ బుష్పగంధి.

గీ. సకియ రేపును మాపును సాము సేయు
పగలు రేయును జదువుపై బాళి నుంచు
వెలయు సంగీతసాహిత్యవిద్యలందుఁ
గమలలోచన నిస్సీమగా నెఱింగె.

సీ. స్వరమండలంబును జంత్రంబు నొకవేళ
ఇంపుమీఱంగ వాయించుచుండ్రు
కిన్నర, వీణెయుఁ గేలిమై నొకవేళ
మీటిచూతురు జగన్మోహనముగ
సొంపుగా దండెలు శ్రుతిఁగూర్చి యొకవేళ
పదములుఁ జిందులుఁ బాడుకొండ్రు
గీతప్రబంధముల్ కేళిఁ జిక్కణి పంతు
లనుకొందురొకవేళ మనము లలర
నాట్యహస్తంబులును జూర్ణికావళియును
మక్కువలరంగ రాణింతు రొక్కవేళ
మంజరులు ద్విపదలును సమంజసముగఁ
జదువుకొనుచుందు రొకవేళ సరసలీల.

వ. ఇట్లు మలహాణపుష్పగంధులు బాల్యస్నేహం
బునం గూడ చరియింప నెలప్రాయంబు
దోఁతెంచిన.

చ. ఒనరెడిలాగు బాగు సుగు
ణోన్నతి రూపు విలాసరేఖయుఁ
రసికత పెంపు విద్య చతు
రత్వముఁ గాంతియు దివ్యతేజముఁ

బిసరుహాసూతి యాతనికిఁ
  బేర్కొని మక్కువ నిచ్చెఁగాక
బొసఁగునె మల్హణుండు నృప
  పూజితుఁడై నవయౌవనంబునన్

సీ. రమణి చన్నులుచేసి కాలినరజముత
  గమలసంభవుఁడు జక్కవలఁ జే
జెలువ క్రొమ్ముడిచేసి చిందినకప్పున
  మెఱసి విధాత తుమ్మెదలఁ జేసె
మగువకన్నులు చేసి మిగిలినతళుకుల
  నలువ క్రొమ్మెఱుఁగుఁ దీగలను జే
సతినెమ్మొగముఁ జేసి జారిననునుకా
  బరమేష్ఠి నిండుచందురునిఁ జేసె
పడఁతి తనువల్లిఁ జేసి త్రోవడినతా
గనకగర్భుండు పుష్పవాసనలఁ జేసెఁ
గాక లేకున్న నీసొంపు గలుగు నెట్ల
కమలగంధులలోఁ బుష్పగంధి దనరె

సీ. పటుమోహనస్ఫూర్తి పాలింద్లు పాలి
  నుడురాజవైభవ మోము మోహ

పంకజంబులతుదిపదములు పదములు
కొదవమాటేటుంబకును గురులు కురులు
పసగల కపురంపుంబలుకులు పలుకులు
ముద్దుకెంజిగురాకుమోవి మోవి
సొగసు వెన్నెలసొంపునగవులు నగవులు
హరిమధ్యమునంగె నౌను నౌను
మారుతూలికరీతిఁ జెన్నారు నారు
కంబునునకంటె మహిమ కన్గొను గలము
వజ్రములకును లేదు నాసికను నసన
యనఁగ నుతికెక్కె భామ లోకాభిరామ.

వ. ఇట్లు మహ్హారపుష్పగంధులు సమయోచితారంభంబున.

సీ. శారదచంద్రుండు చంద్రికయును బోలె
లలి నొక్కటొక్కటిఁ బొంగిపొంగి
ప్రసవబాణుండును రతిదేవియును బోలె
భేద మించుకలేక పెరసి పెరసి
యమరచందనము విద్రుమవల్లియును బోలె
వనోత్సవశిఖరి నమరి యమరి

వరవసంతుండును వనలక్ష్మియునుబోలె
భావంబు లేకమై పరగిపరగి
త్రోడునీడయుఁబోలెను దొరసిదొరసి
తనువు బ్రాణంబుఁబోలెను దనరి తనరి
లీలఁ గలసైన బెడబాయఁజాల రెండు
మలహణుఁడుఁ బుష్పగంధియు మరగి యెపుడు

సీ. విద్యలు గని చొక్కు వేడుకఁ గొన్నాళ్లు
కొనియాడు వేడుకఁ గొన్నినాళ్లు
ఇహముఁ బరంబని యెంచును గొన్నాళ్లు
కూటువ మేలనుఁ గొన్నినాళ్లు
ఇద్దఱివయసులు నీడను గొన్నాళ్లు
సన్నలుచూచును గొన్నినాళ్లు
వెడలుచో మాతులు విరుచును గొన్నాళ్లు
కూళపాలుండనుఁ గొన్నినాళ్లు
భూసురుండగు మలహణుఁ బుష్పగంధిఁ
గూడనిచ్చుట గాదనుఁ గొన్నినాళ్లు
మహితమాయాకళాధాన మదన సేన

... ...

వ. అంత నస్వరంబునంగల విటవిహారుల ప్రేష్య
నాగరికాదులు మంగళాపుష్పగంధులయన్యో
న్యానురాగంబులు దలంచి యిట్లని వితర్కిం
చిరి తమలోన.

క. కూటస్థం జనవినతకతమునఁ
మేకోటియ కిసనికిని గోర్కె చేకూరె నికన్
కోడస్ గట్టెను దూలమున్
జాడ సుమీ చిత్తగతులు చర్చింపంగన్.

క. చిన్నప్పటి ప్రేమంబును
గన్నతనకు పువిటునిమీఁద కాంతయు మనుజుల్
గన్నప్పటి చనుప్రేమయు
నెన్నంగ మదిఁ బాయకుండు నిరతము కెంతన్.

చ. చెవదరనియట్టి కోరికలు
జెందలి నొందనియట్టి నెయ్యముల్
వదలనియట్టి కాంక్షలును
వన్నె దొరంగనియట్టి పొందులున్
గొదవపడనట్టి బాగులును
గొండికప్రాయమునందె కల్గి నా-

మదవతిఁ బాయఁడెన్నఁడును
    మల్లణుఁ డెంతటిభాగ్యవంతుఁడో?

సీ. కోర్కెమై దీనితోఁగూడియుండగలేని
    నరుఁడు దా నరుఁడె వానరుఁడుగాక
యేప్రొద్దు దీనితో నెనసియుండనిమేను
    మేనౌనె మఱి దారుమేనుగాక
వెస దీనిపలుకులు విన లేనిచెవులు దాఁ
    జెవులె రాటనముల చెవులు గాక
సరసంబుగా దీనియురముపైఁ జేర్పని
    కరము దాఁగరమె కర్కరముగాక
దీనియధరామృతముచవు లాన లేని
జిహ్వ జిహ్వయె శూర్పంపు జిహ్వగాక
దీని గూడనిదినములు దినములౌనె
గణనకును దుర్దినంబులు గాక యనుచు.

సీ. చిత్రోపధానవిచిత్రవితానాదు
    లలవోకఁ గానుక లంపువారు
చీనిచీనాంబరశ్రేణు లూరకయని
    యర్పించి మీవార మనెడువారు

ఘనసారచందనకస్తూరికాదులు
పొరిఁబోరిఁ గొని యిచ్చి పోవువారు
ఘనవజ్రతాటంక కాంచీకలాపంబు
లింద, కొమ్మని వేడ్కఁ నిచ్చువారు
మధురఫలములుఁ బుష్పముల్ మఱ్ఱువానిఁ
నూరకైనను గొనివచ్చి యొసఁగువారు
నైరి యప్పుష్పగంధివాహ్యాళిఁ జేసి
యఖిలజనములు మనమునఁ హర్షమొదవ.

సీ. ముద్దియలావణ్యమునకు సంతోషించి
మెచ్చుచుఁ గ్రుక్కిళ్లు మ్రింగువారు
కనుకని చేఁ జిక్క మనసు దీయఁగలేక
దినమును వెనువెంటఁ దిరుగువారు
తనువు నెపంబున బోలఁ జేరఁగవచ్చి
వారిరి నసుసుకొని పోవువారు
శృంగారపద్యముల్ చెప్పించి తముదాఁగ
సారెసారెకు వినఁ జమువువారు
దూరమున నుండియైనను జేరవచ్చి
సొమ్ములును సన్నెసవుపులు చూపువారు

పాలిండ్లఁ దలపోసి యటమీఁదఁ బొంగులువ
నగుచునుండిరి మానవు లప్పురమున.

వ. అంత నమ్మదనసేన పరిజనంబులతోడ
హాణుని వేదించి యిట్లనియె.

సీ. మొండితొత్తులమారి లండుబకంకంబు
అంకెత సారంబు పెంకె గడుసు
పడుచు టక్కులదొంగ బడుగిడు ననుగం
బైసికొక్కెర బొంత పచ్చిలంజె
కక్కురంబుల గాచి కసుమాల మిబ్బంది
పీచి వాపేభ్యంబు వేరుపురుగు
ముక్కున్నసబ్బందు ముక్కిడి తాటకి
ద్రిమ్మరి చాడియు దేశకూళ
వుల్లెదాల్పరి మతిగొట్టు ముల్లెవిడుపు
దాటదీపరి ఖోదుదిదాట్లగుల్ల
దుక్కిపిట్ట పిసాసంబు దోమ తిండి
యితనిఁ బేర్కొని పలుమాట లెన్న నే

చ. ఎక్కడి బాపనయ్య, యితఁ
డిక్కడ వచ్చుచునున్న వాఁడు దా

…మె సాధుంబోలి తన
నెయ్యముఁ దివ్యము చాలుఁజాలు నీ
…టిఁ జేరనీయకుఁడు
…జూడఁ జలింపగ నీకుఁ దెంతయుఁ
…నమైన చేఁత లివి
విన్నను నామదిఁ గోపమయ్యెడున్.

…లటయు నమ్మాటలు మహాహారపుష్పగంధు
విని తమలో నిట్లనిరి.

…జనము లాడునార్తలు
…జనములు పోవుపోక బాంధవసఖసో
…జనసేవితులౌములు
…మిడి గుండియలోపలి తాఁకె యంతన్.

…వ్వరిఁ గీడుసెప్పితిమా
…యున్నవారిఁ జూడఁగ నాడినారమా
…వ్వరి దూఱుచేసితిము
…యెవ్వరిమేలు సహింపనైతిమా
…వ్వరి కెగ్గొనర్చితిమొ
…యెవ్వరి నెవ్వరిఁ బాపినారమా

యివ్విధి వట్టిరట్టు పడ
నెట్టుగఁ జేసె విధాత యక్కటా!

క. నోడిమలకుఁ గలవి లేనివి
గోడిమలుగట్టుచును జనులు కుడువనినోళ్లన్
గుడుపుచుఁ బోయెద రూరకె
ముడుగడలును జెరువుమాయమూఁకుడుగలదే!

చ. అనుజులుఁ దల్లిదండ్రులు ని
జాప్తులుఁ బౌరులు బంధుకోటులున్
బనివడి యేనిమిత్తమునఁ
బల్కొద రిందఱుఁగూడి వేడ్కనె
మ్మనమునఁ గల్గి సిగ్గువడి
మానితి మింతియ కాక కల్గినన్
మనముల రట్టుచేసి యిఁక
మాన్పఁగఁ గర్తలె యెన్నిభంగులన్.

వ. అని యిరువురు నన్యోన్యానురాగసుఖంబులం
దనరుచుండి రంత నప్పురంబున.

మ. కరుణాంభోధి సమాన మానవిలస
త్కల్యాణ కల్యాణభూ
ధరధైర్యాస్పదచిత్త చిత్తజవసం
తస్వాంతభూరికృపా

కరసౌందర్యవిశేష శేషకటకా

కల్యాంఘ్రి పద్మార్చనా

పరమప్రీత్యభిరామ రామయశః

ప్రాగల్భ్యలబ్ధోదయా!

క. డిండీరహార సురనదీ

దండసుధాకుందబృందధావళ్యయుతా

ఖండితరకీర్తి వైభవ

చుండిస్థలకరణచంద్ర శుభగుణసాంద్రా!

మాలిని:

సరసగుణసముద్రా సంతతౌదార్యముద్రా

గిరిశచరణభక్తా కీర్తికాంతానురక్తా

తరణిసదృశతేజా ధన్యవాగ్జాలభోజా

దురితచయవిదూరా ధూర్తశిక్షావిహారా!

గద్యము

ఇది శ్రీమత్సకలసుకవిమిత్ర, సోమయామాత్య

పుత్ర, సరసకవితాధుర్య, మొసపాటి యజ్ఞ

నార్య ప్రణీతంబైన మహాణాచరిత్రంబను

మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీః

శృంగార మల్హణచరిత్ర

ద్వితీయాశ్వాసము

క. శ్రీమహిత వేద్యవాటిపు
రీమందిర భవ్యరూపరేఖాస్పద సౌ
త్రామసమ వియ్యమాంబా
కామిత సాంగత్య చుండికాళామాత్యా.

వ. అవధరింపుము.

క. ధనపాలుండను వైశ్యుని
తనయుఁడు ధనదత్తుఁ డపుడు తనచెలికాన్రిఁ
బనిచెను బుష్పసుగంధికి
నొనరఁగఁ గన్నెరికమునకు నొడఁబరపింపన్.

క. నిలువెం డర్థం బడిగినఁ
గలఁగక యొడఁబడుము నాకుఁ గలవాఁడవయో

చెలికాండ్ర, మెచ్చు నీకుఁ
గలదని నను మదనసేనసదనకును నంపెన్.

గీ. వంగి పుష్పగంధి యుండిన గేహము
చదువ నాడఁ బాడఁ జతుర యగుచుఁ
దగిలి చూడఁ బంపె ఘనముస్త్రీఁ దన ప్రభు
మొరటు మాటలనుచు ముదముఁ గాంచ.

సీ. అతని సన్మానించి యర్ఘ్యాసనమునకుఁ
జేరంగ దీసి పైఁజేయి వైచి
కర్పూరతాంబూల గంధపుష్పాదులు
నయమార నిచ్చి నేనగ వార్చి
దనముద్దుపట్టిమందిరముఁ బెట్టి యిచ్చెలి
తగునయ్య, ఘనపాలనాయునికి
నతనికిఁగాక యీయవనివలోనన
యితరమానవులకు నేనన్ను
ననిన నిల్వంచర్ధ నుడిగిన దాసింగని
మనుచు నంపె నన్ను నతివ, యువతి
అడుగ నేమిదర్ధ? మాటలు నివ్వెఱ
వార్త వేగఁ జెప్పవలయు ననిన.

క. రాజా, రాజులుబ్రాఁతే
రాజులుధనపాలసుతుఁడు రాగుందు...వె
రాజు మగఁడైన నేలా
గాజుంగడియుంబు కడమగలదే యెందున్?

క. చతురుఁడు ధనదత్తుఁడు గడు
నతఁడొసఁగెడు విడెమె చాలు నన్యము లేలా?
బ్రతికితి భాగ్యము సేసితి
నతివేగమె పొమ్ము తెమ్ము నల్లునిగాఁగన్.

వ. అని మదనసేన యతని ధనదత్తుకడ కనిపి తన
ముద్దుకూఁతుం దొడలపై నిడుకొని బుజ్జగించి
బుద్ధిగా నిట్లనియె.

క. వయసు గలనాఁడె యర్థము
నయమున నార్జింపవలయు నానాభంగిన్
వయసుడుగ నుడుగు గడనయు
వయసే ధనమూలమండ్రు వారాంగనకున్.

క. ఊరకపిలిచేమన్నను
గారెవ్వరు తలకు నరులురాఁ జూచిరయో
యూరయ నెంతటివారికి
గారవ మది దీనికంటెఁ గష్టముగలదే.

క. కోఁతల గీతల వెల్లల
ప్రోఁతలకును మూలమగుచు రూపఱి మిగులన్
బ్రతిచెడు ముదిసెనేనియు
త్రోఁతప్పాడి లంజెయున్కి లైస్సెయుండున్.

క. తలనరసిన ముదివిటులును
గులహీనులుఁ గుండగోళకులును గురూపుల్
కలిమి గలవారలైనను
వెలయాండ్రను నెపుడుఁ బ్రోచు వేల్పులుగారే.

క. బొజ్జలు పెరిఁగిన సెట్లు
నొజ్జల్లను దడిక ద్రోపు లొంటదికాండ్రన్
లజ్జయెఱుంగని విటులును
సజ్జకముగ వారసతుల జన్మఫలంబుల్.

క. చక్కనివారలు జారులు
కక్కసమగువారు వన్నెకాండ్రన్ రసికుల్
చొక్కమగు రాకుమారులు
మిక్కిలి వెలయాండ్రపాలి మృత్యువు లరయన్.

క. రొక్కము ధనమీఁగలిగిన
మిక్కిలియుఁ గురూపియైన మెచ్చఁగవలయున్

తెక్కలిమై ధనమీయని
యక్కాంతునినైనఁ గదియ నర్హంబగునె

క. డెందం బేరికి నీయక
యందఱఁ దనయాత్మలోన నడపుచు నం
నందంబుగ మెఱయఁగవలె
నందంబున వారకాంత లద్దము భంగిన్.

చ. బలపము లేఁతినవ్వు, నును
బయ్యెద సన్నపుఁగావిచీర, మిం
చులుగొను జల్లిజంపునును
జూడ్కియె కన్నపుఁగత్తి, మోవి తీ
పలవడఁ జొక్కుచుక్క దగ పి
టావలిడెందముఁ గన్నపెట్టి యిం
పుల ధనమెల్లఁ దీసికొని
పోవలెఁ గామిని గండిదొంగయై.

క. మగవానిచిత్త మంతయు
నిగురొత్తఁగఁ జేసి వేఁటయిఱ్ఱియపోలెన్
దగిలింపక తాఁదగిలిన
మగువెంతయుసొంపుచెడియమాన్యతనొ

క. వలచుటకష్టమువనితల్
వలచుటపురుషునికిఁ గాక వారాంగనకుఁ
వలపు దగ దెన్నిభంగుల
వలచినయెడ విఱుగ నేర్పవలెఁ దరుణులకున్.

క. గరగరికలేనిపట్టునఁ
బరికింపుచుఁ గల్లకీఁ బుభావించుచు మై
నెరసులు వెదకుచునుండెడి
పురుషునిపైఁ గూర్మి వీటిఁ బోవదె సతికిన్.

సీ. పురుషుని నెచటికిఁ బోవంగనీయక
వింతచేఁతలఁ గురివేయవలయు
నవనవసురతతాండవసౌఖ్యవార్ధిలో
ముంచి యింపుగఁ బొదలించవలయుఁ
గలసినయప్పుడు వలచినయట్లుండి
యెనసి వేడుకఁ జిత్త మెఱుఁగవలయు
మందుమంత్రంబులు మాయలు ప్రతినన్ని
తెగువమై నవలీలఁ దిరుగవలయుఁ
గలసినప్పుడు చనవిచ్చి కలయవలయు
పాయునప్పుడు నిచ్చయు సేయవలయు

నయముఁ బ్రియమును దప్పకనడవవలయు
నమ్మికలుగాఁగఁ దగవులు నడపవలయు.

వ. అనియిట్లు మదనసేన తనకూతునకు బ
చెప్పుచునుండెనంత వసంతాగమం బేతెంచి

ఉ. వచ్చె వసంతుఁడంచుఁ బ్రియ
వార్త యొకింత యెఱుంగఁజెప్పినన్
మెచ్చి సమీరచారునకు
మెప్పుగ నవ్వనదేవతాంగనల్
మచ్చికఁగట్టువర్గము న
మర్పణచేసిరో యంచు భూజనం
బచ్చెరువందఁగాఁ దగుల
యాకులు డుల్లెఁ గ్రమక్రమంబునన్.

చ. లలితలతావగూహనము
లం బులకించినరీతిగప్పలున్
బలియుచుఁ బల్లవించె నటఁ
బల్లవముల్ తళుకొత్తి యొప్పమై
నలి సుమనస్స్థితుల్ గని మె
నాసుమనస్స్థితిఁ జెంది యంత్రఁగో

ర్కులు ఫలియించె నాఁగను ద
రుద్రకరంబు ఫలించె నెంతయున్.

సీ. సాలరసాలసాలసాలంబులు
కోలకంకోలతక్కోలకములును
చాంపేయచాంపేయచాంపేయనికరంబు
కేసరకేసరకేసరములు
మరువకమరువకమరువకానీకంబు
పాటలిపాటలిపాటలాళి
కురవకకురవకకురవకానీకంబు
కాంచనకాంచనకాంచనములు
చందనద్రుమచందనచందనములు
దారుదారుకసద్భద్రదారుసమితి
మాలతీకృతమాలతమాలవితతి
తాలహింతాలతాలతాలతాలశైక
వనము లింపారె భువనపావనము లగుచు.

చ. అలికలకంఠగానము సు
స్వారవగుంభితతాళమానముల్
కలరవహంసకేకిరవ
కాహళమద్దళఘంటికాధ్వనుల్

F27
TIRU

చెలఁగఁగ గాడ్పున ర్తనము
　　చేయఁగఁ బుష్పాదిరంగవల్లికల్
వాలిచిన నాట్యశాలలనఁ
　　బొల్పగుఁ బూఁబొదరిండ్లు సొంపునన్.

వ. తదవసరంబున.

క. దండిగ మన్మథునగరికి
దండుగు లోడఁబరుపుం జైతల్లులెదొరలై
మెండుగ విఱుగఁగ వచ్చెను
బండుగదుఁర్వోటులు బండుబండుగ నంతన్.

సీ. అల్లువారలఁ దమయాఁడుబిడ్డల నోగిఁ
　　బట్టిపిండ్లకును గొంపోవువారు
తైలాజ్యగుడదుగ్ధతండులానీకంబు
　　నాశ్రితులిండ్లకు నంపువారు
హితభృత్యసఖబంధుసుత దారలనుగూడి
　　యభ్యంగములుదీర్చి యలరువారు
దానధర్మపరోపకారానుబుద్ధిఁ
దవిలి భూసురసంసేవఁ దనరువారు

వరదఃకూలవిభూషణావలి ధరించి
మెండుకొని వీథులందును మెఱఁగువారు.

సీ. వెచ్చానకేమైన విస నియ్యఁబడియెడు
    నని పుల్లదీగెల కలుగువిటులు
తొడవులు దొడఁగట్ట నెడలేక బెదరక
    మెరుపుసొమ్ములు పెట్టి తిరుగువిటులు
నెడలఁ ద్రోపులుపడి వెస నేమియును లేక
    చోరఁజోరవిద్యకుఁ జొచ్చువిటులు
నభిమతార్థము లిచ్చి యన్యోన్యలీలల
    నువిదలఁ బెడఁబాయ కుండువిటులు
మాడలనిచూపి భ్రమయించి మతముఁ బన్ని
సుదతులకు రిత్తమాటలు చూపువిటులు
గణనకెక్కిన తత్పురాంగణమునందు
మెలఁగు చుండంగఁగడువింత చెలువు దోఁచె.

వ. అంతనటయున్న మొరటుండును మదనసేన
వీడ్కొని సంభ్రమంబున.

క. చని వేగమె ధనదత్తునిఁ
గనుఁగొనుటయుఁజూచియతఁడు కాయయెవండో?

యన మొరటండనియెను దాఁ
బనివినగా యానె యెప్పుడుఁ బండేకాదే.

వ. అనినఁ గౌఁగిలించి మెచ్చుచు ప్రింగుమీాఁ
యొక గొంటుపోక విడియం బతనికిం బె
యిట్లనియె:

గీ. అత్త యేమియనియె నాపడు చేమనె
నీవు నేమియంటివనిక్కు_వముగఁ
బారు లేమియనిరి పరికింప వారింటి
చేటు లేమియనిరి చెప్పుమనిన.

క. ధనదత్తుఁ డనినమాత్రనె
విని సంతసమందె నత్త వేడుకపడుచున్
గనుమూసియుండె సిగ్గునఁ
జనులకు బరిజనుల కాత్మ సమ్మతమయ్యె

క. విను వేఁమిటి కాలస్యము
నినుఁ దెమ్మనె మదననేన నేఁటిమహూ
బునఁ బుష్పగంధి నిన్నును
నెనయఁగసమకూర్చమంచి దెంత యునను

క. మున్నాదిసరకుజడ్డలు
గొన్నఁగ లాభించుఁ బిదపఁ గొనఁ జేకురునే
యున్నంగ నదియు నిటు లే
యున్నైనను గలయ నిచ్చుటింతయు లెస్సగ.

వ. అని యిట్లుండ వెనుక నన్ను దూరం బని
లేదు మదనసేన ప్రభావంబు సూచించెద నాక
ర్ణింపుము.

క. ఆ తెఱవ యాగ్రహించిన
భూతంబులునొచ్చుఁజిచ్చుపాలయుఁగ వెఱచుగ
జేతనసంభవమాయా
కౌతుకవిద్యావిభేదకారిణి యగుచున్.

సీ. నేలకు నింగికి నెఱయఁదాపలు వెట్టు
చెలరేఁగిరోఁకటఁ జిగురుఁగోయుఁ
గడు బట్టితలలు మోఁకాళ్లను ముడివేయుఁ
గొనరక వడగండ్ల గుళ్లుగట్టుఁ
బూన్కిమై సంగళ్లఁ బాలిజున్ను లమ్మించు
నయమునఁ జట్రాత నారఁదీయు

నొండొండఁ గొండలు గుండుగాఁ ద్రాకించు
వదలక నడురేయిఁ బగలుసేయు
రూఢి మెఱయంగ నిసుమునఁ బ్రౌఢుఁ బేను
లెక్క సేయుక చుక్కల లెక్క పెట్టు
గాలిఁ నోడిఁగట్టు మంచుఁ గుంచాలఁ గొలుచు
మదనమాయాకళాధాన మదన సేన.

సీ. వెడవెడ వలపులు వెదచల్లి దొరలచే
నడియాలములు దీసి కడకుఁ దొలఁగు
ననుపువారలఁబట్టి పెనుబులుపై బట్టి
ధట్టించి నగరెక్కి ధనముఁదివియు
పెంపుడుగున్నల పెద్దశృంగారించి
వింతవారలఁగని వెఱ్ఱిగొలుపు
ధనికులకడ కేఁగి తనసొమ్ము వారొద్ద
బోయెనంచేమైనఁ బుణికికొను
గోరి తనకును లోనైనవారినెల్ల
బనికిఁ బాటకు బంట్లకా బల్లిగట్టె
గ్రొత్తవారలఁ గనుఁగొన్న నెత్తుసేయు
మాటలనె తీయు ధనమెల్ల మదన సేన.

వ. అని మొరటుండు చెప్పిన మాటకు నవ్వి ధన
దత్తుండు తన తెఱంగు వినుమని యిట్లనియె.

సీ. దైవాలకును రిత్తదండాలు గిండాలు
గాని యెన్నఁడు నొకకాసు నీయఁ
గవిగాయకులు వచ్చి గణుతించి వేఁడిన
వదలిపోవుటెకాని పైక మియ్యఁ
జుట్టాలకును వట్టిసుద్దులు ముద్దులు
గాని యెన్నఁడును డగ్గరఁగనీయఁ
బైత్రోవవచ్చిన పరదేసియొరదేసి
మోసపుచ్చుటెకాని గాసమీయఁ
బట్టుకొని బందికాండ్రను బాధపెట్టఁ
బెంచుటే చూప నొకబలుపీసమైన
బ్రహ్మరాక్షసినిశాకిని బ్రతిదినంబుఁ
గూఁతలేకానిముద్దెఁడుకూడు వెట్ట.

సీ. మునుపు దొంగలకుఁ గోయిస గొడ్డులే కాని
తగిలి బాపలకు గోదానమీయ
కొఱమాలి ముఱిగిన కూష్మాండములె కాని
దాక్షిణ్యమొదవంగ దానమీయ

పెనువొజ్జపెసలు ముక్కునబియ్యమే కాని
యంగళ్ల నమ్మింతు ననుపు లెఱిఁగి
వడ్డికాసులు గూర్చి వడ్డి కవిసె యిచ్చి
పొరుగిండ్లవంక నే ప్రొద్దుఁ బోదు
ఈఁగకై బలి యెన్నఁడు నీయకుందు
పాముకై బలిపెట్టను బ్రతిభఁ జోఁడఁ
గదిసి యెంగిలిచేతను గాకి నేయ
నెరయ నాజాడ నెవ్వఁడు నెఱుఁగరోయి!

క. విను మూటలె పచరింతును
ధన మప్పగ నిత్తుఁ బిదపఁ దగులంచితుఁగ
ధనదత్తుగాని సేఁతలు
వినరా యెవ్వారు నీకు వింతయె మొరటా!

వ. అని నీవుపోయివచ్చిన ప్రయోజనంబులకుఁ బోరానిపక్షంబైనఁ జూచుకొందమని నిజనివాసంబునకుం జని యప్పడఁతిం దలంచి నిలుకాల నిలువ సహింపక డోలాయమానమానసుండై యప్పుడు.

గీ. బేరసారంబుమీఁదటి ప్రేమ లుడిగి
సెట్టిసానివిలాస మీక్షింప రోసి

వస్త్రసాయుజ్య మున్గాంచెఁ బ్రేమచేత నెన్న
వనితమీఁదటి సాటి సద్భక్తి నహము.

గీ. కాసు విడిచినఁ బ్రాణ మీసనము పెట్టు
ముదితఁ బాసిన ప్రాణాలు మున్నె పోవు
తెగువ నీకోరికని సేటు చెప్పు చెప్పునా
పాపి! రాజఱికంబ! సైరాదు గాఁపు.

సీ. చక్కఁగాంటుబాలుగాన్న నవిమానదు సందడ
మెల్లన యానుఁ గుగ్గిళ్ళ మలఁ
చల్లగాపలేవని నామిమీఁ భగీరథు
నోరపాటుగాఁగఁ బనకమునఁ గ్రాగి
వయనపోలలక్ష్యకు సాజతి సుటెలుగు
దూసిలీర్థముసఁ గన్నులు చేరు
శల గోడఁ జోఁపునఁ దాఁకించుమకొట నాఁపు
పాపివైవసు, నవని సంప్లుగాలుకు
నడిచినదుఁ బొట్టిక మసంగఁ బాడు కొనును
మూగ్గు నిత్రయు నాహమానును ద్రష్టకాలి
యున్నచో నుజే మైలసక యుణుగిలీ యణుగి
మొరట, పోదముదప్పను ముదరసదు.

వ. ఇట్లు ధనదత్తుండు మనోజవ్యథ సైరింపలేక తన
నిజసఖుండైన మొరటుం బిలిచి యిట్లనియె.

క. పోకున్న మనసు నిల్వద
యాకుండిన లంజెపిలువ దేలా గిక్కఁ దా
నాకుంగల చెలికాఁడవు
చేకూరఁగ వేగ బుద్ధిసెప్పు మటన్నన్.

కం. మానినిఁ గలయక యింతట
మానిన ననుమానవమాను బ్రాణముఁ దనుపుఙ్
ప్రాణము గలిగిన సకలముఁ
దానూరక గలుగుననిన ధనదత్తుండున్.

ఉ. పుట్టెఁడు నేయి నూనె పది
పుట్లు సడించిన సన్నబియ్యముఙ్
బెట్టెఁడుపట్టుచీరలును
బిందెఁడుమాడలు చాలఁ గ్రొవ్విరుల్
నొట్టినఁ బట్టుగోజ్జియలు
నూఱును నేఁబదిసూకరంబులుఙ్
బట్టియమంచముల్ పదియుఁ
బంపెను లంజియవారి యింటికిన్.

వ. అంపిన నమ్మదనసేన కన్నుదనిసి తగినచుట్టం
బులుం దానును ధనయిలువేలుపులకుం బెట్టు
కొని విభూషణభూషితయై పుష్పసుగంధి
నలంకరించుకొని యప్పుడు.

క. తోలువినికి నభవుముందట
నలికుంతల పుష్పగంధి యాడెదుననుచున్
గలయంగఁ బురములోపలఁ
బొలఁతుక చాటించె దిశలు భోరునఁగలఁగన్.

క. చాటించినఁ బైపైఁబడి
మేటీమేటీలు దొరలు మెలఁతలు విటులున్
కోటానకోట్లు వచ్చిరి
వీటంగలరసికులెల్ల వేడుకఁజూడన్.

సీ. వావికా మధురికా పావకాహాళముఖ
తుండికాశంఖాది తూర్యవిదులు
డమరుగ ఝల్లి కాఢక్కాలీమర్ద్దళ
ఝల్లరీఝుంకారచతురమతులు
చిత్రవీణావిపంచీమత్తకోకిల
లావైనకిన్నరలాఘుణికులు

ఘుంటికాజయఘుంటికాకమ్రఘనతాళ
సప్తపద్యాదిప్రస్తారచణులు
సకలవాచాభినయకళాప్రకటపటులు
గాయకులు నంగనలు నాదిగాఁగఁ గలుగు
మేళములవారిఁ గూడి సమేళమెసఁగ
శంభునగరికి వేంచేసె సంభ్రమమున.

చ. ఉరమున రత్నకంచుకము
నొప్పులపొడెము వజ్రమౌక్తికా
భరణములుం ధరించి చెలి
పైఁ గరపల్లవ మల్లఁజేర్చి యా
నిరుపమరంగమధ్యమున
నిల్చెను వేడుకఁ బుష్పగంధి తో
ల్కరిమెఱుపుంబలెన్ జనుల
కన్నులకున్ మిఱుమిట్లు గొల్పుచున్,

వ. అప్పుడు మల్హణుండు చనుదెంచి యప్పుష్ప
గంధి నాట్యంబు చూచుచుండె నవ్వేశ్యయుండు
నొక్కయెడం గనుంగొనుచుండె; నయ్యవస
రంబున.

సీ. శ్రుతులకు నింపుగా శ్రుతికదంబము చేసి
లీనారావముల్ మేళవించి
మంద్రమధ్యమతారమానంబు లమరంగ
గమకించినిఖిలరాగాయనులమర్చి
షాడవౌడవశుద్ధ సంకీర్ణములుమాపి
వివిధరాగంబులు వేళ నెఱపి
యాహతప్రత్యాహతాదులు సమకొల్పి
స్థానమానంబులు సరణి నిల్పి
తాళమమరంగ నర్థంబు దప్పకుండ
నొప్పి రంజిల్లి రసములు నుప్పతిల్లి
వరున లేర్పడ నన్నింట నన్నెగలుగఁ
జతురగతులను బాడంగ శంభు నదురు.

వ. నిలిచి పుష్పాంజలు లిచ్చి మునివాహనపత్రంబులు
నటించి మహానుత్తోటి కూటము లన్న
సహస్రంబులకుఁ గలుగఁజేయుమని యాంతర్గతం
బునం దలంచి మ్రొక్కెను.

ఉ. ఇందుధరుండు మెచ్చఁ దర
శేక్షణ పుష్పసుగంధి సల్పెనే

ద్యాం దగునృత్యముల్ మురజ
కాహళమర్దళడిండిమధ్వనుల్
గ్రందుగ నెల్లవారలకుఁ
గౌతుకమీనఁ బదాంబుజద్వయిం
బందెలు గల్లుగల్లన వి
టావలిగుండెలు జల్లుజల్లనన్.

సీ. చారణబాగడచర్చరీబహురూప
దండలాసాదికభాండికములు
కందుకకోలాటకానాట్యతాసఖ
ప్రేరణకుండలిప్రేక్షణములు
సూతముల్ పుహుఁడకశుద్ధపద్ధతి చిత్ర
పద్ధతి ఘనదేశ పద్ధతులును
కైలాటలంబకకరణైక తాళికో
లాసాదిగీతహల్లీసకములు
నాదిగాఁగల్గునృత్యనృత్త్యైక్యముఖ్య
నాట్యవిధములుసూచించినయమెలర్ప
జనులకెల్లను లోచనోత్సవము గాఁగ
నాడె నాయిందుముఖి కొనియాడె జగము.

వ. ఇట్లు పుష్పసుగంధి నృత్యంబుసల్పుటయు నద్దేవదేవుస్థానికులు దొరలు పౌరులు కనకాంబరాదు లపరిమితంబుగాఁ గట్టనిచ్చిన మేళంబులవారుం దానును నందుకొనుచు నుత్సాహంబున మదనసేన నిజనివాసంబున కరిగినఁ దక్కినవారలు యథేచ్ఛం జనిరి. మలహాణుం డప్పుష్పసుగంధిహృదయంబుఁ దెలియం దలంచి యద్దేవదేవుని యుద్యానవనప్రాంతంబునఁబథంబుఁగాచుకొనికనుమఱుఁగున నుండె నప్పుష్పసుగంధి మలహాణుంజూచువేడ్క భానుమతియనుచెలియుందానును నొక్కవటవిటపిప్రదేశంబున నిలిచి నిట్టూర్పు నిగుడించుచుఁ దమకులంబు నిందించుచు దుఃఖావేశంబున నిట్లనియె.

క. ఎఱుకలు మాలిన యేభ్యాపు
మొఱకులుగ మునొసఁగుదానములు నతికష్టుల్
పఱచినపాటులఁ బడిపడి
నరమఁగువేశ్యాలకు వేఱునరకము గలదే.

క. డొల్లంబొట్టియువంకర
కాళ్లను బెనుగాలుఁ బెలుచఁగలధనదత్తుం
జెల్లంబో కని యెవ్వరు
నుల్లంబున నోకిలించకుందురె చెపుమా.

క. నేనెక్కడ తానెక్కడ
నానోముఫలంబుగాక నాకుం దనకున్
మానుగఁ బొందిక లీడా
ప్రాణసఖీ, యింతకింటెఁ బాపము గలదే.

ఉ. వేయును నేల నామనసు
వేడుక మ్హాణుమీఁదఁ గాని యో
తోయజగంధి, యన్యునెడఁ
దూకొని రోయుచునుండు నందన
చ్ఛాయలఁ గల్పకప్రసవ
సౌరభమానుచుఁ జొక్కి మక్కువం
బాయని తేఁటి హేయమగు
ప్రబ్బలిపూవుల కాన సేయునే.

క. తొలిఁదొలిఁగోమటిమురికిం
గలిసిన నరకాబ్ధిఁ, గూలఁగలుగుట కాదే

చెలియా, పిలుచుచునారమ్మా
మలహాణుముఖమైనఁ జూతుము మనసారంగన్.

వ. అనుటయుఁ దత్ప్రాంతంబుననున్న మల
హాణుండు చిఱునవ్వునవ్వుచు నరుగుదెంచినిల్చి
నంజూచి పుష్పగంధి యతనిమస్పటి చెఱంగుఁ
గరంబునం జుట్టి పట్టుకొని యిట్లనియె.

క. ఇందదవు నెందు నుంటివి
విందుముఖుల్ రాఁగఁ జూచి నేఁగితివో నే
నిందరసి నిన్నుఁగానక
కుందఁగ మది నీవు దాఁగికొనఁదగనగునే?

వ. అనిన నమ్మలహాణుం డిట్లనియె.

ఉ. ఓచపలాక్షి, యోయబల,
యోయలికుంతల, నీకుఁగానె నే
గాచుకయున్న వాఁడ నిదె
కౌఁగిటిలో నను గారవించవే
పూచినమావిమోకకడఁ
వాంఛక మర్మము లంట నేయు మన్మ

ఏచిన పంచసాయకుని
యిమ్ము దొఱంగదు కంటె దూరఁగన్.

సీ. కలకంఠకంఠి, నీకన్నులు చాలవే
యవలీల భువనత్రయంబు గెలువ
పద్మాయతాక్షి, నీపలుకులు చాలవే
సరసులహృదయంబుఁ జల్లఁజేయ
కాంతాలలామ, నీకన్నులు చాలవే
దేవేంద్రభోగంబు ధిక్కరింప
కిసలయపాణి, నీకెమ్మోవి చాలదే
నయముసఁ బ్రాణదానంబు సేయ
నాతి, నీపొందు చాలదే నాకు నిపుడు
నంచితానందసౌఖ్యంబు లందఁజేయ
నితరకృత్యంబు లెవ్వియు నేల నాకు
నిన్నుఁ జూచుట చాలదే నెలఁత, యనిన.

క. రమ్యామలహారా, తగునా
యిమ్ముల నను నెరవుచేసి యిట్లాడంగా
నెమ్మనమును బ్రాణంబును
నిమ్ముగ నీసొమ్ముఁ జేయు టెఱిఁగియు మఱియున్.

ఉ. ఎవ్వరు చూతురో యనక
యెవ్వరు తల్లికి విన్నవింతురో
యెవ్వరు తప్పనాడుదురొ
యీసనికించుఁ దలంక కెంతయుఁ
మువ్వమెలర్పఁ గౌఁగిటను
మల్హాణునిం గదియించి యాత్మలో
నెవ్వగమాన మోవిచవి
యిచ్చుచుఁ బుష్పసుగంధి యర్మిలిన్.

చ. చెలి నెడగాఁగ నిల్వుమని
చేరువనున్న లతాగృహంబు లో
పలికిని గొంచుఁబోయి తన
ప్రాణవిభుఁ వనదేవతాంగనల్
సలలితమంగళాక్షతలు
చల్లుచు దీవన లిచ్చుభంగి నశా
ఖలఁ బడుపుష్పకేసరము
లుఁ బికరావము లింపొనర్పఁగన్.

క. గొజ్జగిపూఁబొదరింటను
సజ్జకమగు విరులసెజ్జ నంతస మొదవన్

లజ్జావతి ప్రాణేశ్వరు
హృజ్జనితవినోదకేళి కెంతయుఁ దార్చెన్.

చ. కరమణికంకణక్వణము
    కంఠరవంబులు కాంచికాసము
త్కరమణికింకిణీధ్వని ప
    ద ద్వయనూపురరావ మింపగా
సురతనవీనతాండవముఁ
    జూచి మరుండనునోజ్జ ప్రేయు పెక్
దరువన వేణి వీపునను
    దార్కొనె నాట్యపుబొమ్మయో యనన్.

గీ. యువతిసురతవేళ నొప్పెఁ జన్నులకును
మోమునకును నడుమ మురియునరులు
చంద్రచక్రవాకసమరంబు వారింప
నడ్డగించు తారకాళి యనఁగ.

చ. అనువుల నైనదప్పు లధ
    రామృతపూరముచేత నార్చుచుక్
గినుకలు నింపులుం బెరుఁగఁ
    గ్రిందటమీఁదటలై యథేచ్ఛలక్

దనియక యింతియుం బతియుఁ
దర్పకకేళి సుఖించి రర్మిలిఁ
ఎనుబదినాల్గుబంధముల
నించుకయించుకఁ వేడ్కఁజూపుచున్.

సీ. అంగుష్ఠమఱుకాలు నధరమండయుఁబిక్క
చిఱుదొడయును గటి చెలఁగునాభి
చనుముక్కు వక్షంబు నునుగళంబును జెక్కు
నెమ్మోవి కనురెప్ప నెరులు శిరము
శుక్లపక్షంబున సొరిదిమై నెక్కించి
బహుళపక్షంబునఁ బరగ దించి
పెనఁచి పట్టియు నెత్తి చెనకి రాఁ జికిలించి
కదిమియు నలమియుఁ గరఁచి నొక్కి
త్రిప్పి యాని మోవి తీసియు వేసియు
ననఁగఁ బరగుచున్నయతిరహస్య
మదనతంత్రవిధుల మానినిఁ జొక్కించి
మలహాణుండుచొక్కె మక్కువలర.

గీ. గండభేరుండపక్షిసంగతి దలిర్ప
నిఱియఁ బెనఁకువ సందొకయింత లేక

మేనులొక్కటిమై మోహము కొనసాఁగ
నలసి నిద్రించి రింతియు నవ్విభుండు.

ఉ. పల్లవపాణికిం బతికి
భావజకేళిపరిశ్రమంబులోఁ
జల్లగఁ జల్లగాడ్పు వెద
చల్లఁదొడంగె రసాలవల్లరీ
తల్లజకేతకీక్రముక
తామరసాంబు పటీరపాటలీ
హల్లకమల్లికావకుళ
హాళినగంధసుగంధవాసనల్.

చ. ఇరువురు నిద్ర మేలుకొని
యించుక సేదలుదేఱి వెండియున్
సురతవినోదకౌతుకము
మూడ్కొలఁగ్రమ్మగఁ జుంబనాదులన్
బరిపరిరంభణంబుల న
వారణఁ దీరనియట్టి కాంక్షలున్
పరిపరిలాగులన్ గలయఁ
బైకొని వేడుకఁగూడియున్నెడన్

క. వెలినుండి యవ్విలాసిని
తలఁకుచుఁ బఱతెంచి యింతతడ విటునిలువన్
మలహాణా, తగునా యనుటయు
వెలఁదుకయును దాను నచట వీడ్కొనియంతన్.

క. అడుగిడుచు మగుడిచూచుచు
నడు గామడగాఁగనలసి యటఁ దొట్రిలుచున్
వడి, నీళ్ల కెదురు నడిచిన
వడువున నెడఁబాసి చనిరి వనితయుఁ బతియున్.

వ. ఇట్టు లిరువురు నిజనివాసంబులకుం జని తమ
కలయుతెఱం గెరికిఁ వెలివిపడకుండునట్లుగా
మజ్జన భోజనంబులు దీర్చి యెప్పటియట్ల
యుండి రంత.

ఉ. గందపుబొట్టు వీడియుముఁ
గచ్చులపాగయుఁ గావిదుప్పటిన్
సందులఁ బూసలున్ జెవుల
చాటున నీలపుదంటపోగులున్
కందినయట్టి వెండిమొల
కట్టును నీలపుటుంగరంబులున్

బొందవు కిత్తుచెప్పలునుఁ
బొల్పెసఁగన్ ధనదత్తుఁ డెంతయున్.

క. కోమటిజాణలు కొందఱు
వేమాఱును బాడుకొనుచు వెనువెంటను రాఁ
బ్రేమమున నరిగెఁ బిల్లల
తో ముదిపందియునుబోలె దుస్సహలీలన్.

ఉ. వచ్చినకూర్మియల్లునికి
వంచనలేక నివాళు లిచ్చి లో
నచ్చెరువున్ ముదంబుఁదోలు
కాడఁగ గొజ్జఁగినీట బాదముల్
మచ్చిక దూతిక గ్గడుగ
మన్ననదోఁపఁగ మేల్మిపీఠముల్
మెచ్చఁగనుంచి యందఱున
మేళముతోఁ బ్రియమారఁ జూచుచున్.

గీ. కప్పురపువీడియంబును గైరవల్లు
పరిమళంబులు గంధపుష్పములు నొసఁగి
వదన మించుకయెత్తి యమ్మదనసేన
పలికె ధనదత్తుతోడ నుత్కలిక యెసఁగ.

క. ఏకోర్కులు మదిఁ గోరితి
మాకోర్కెలె కన్నదనియ నంపితి వకటా,
నీకుఁ బ్రతి యిఁక నేఁడీ
మాకుఁ దే..........................

ఉ. ఇచ్చితిఁ బుష్పగంధిఁ దర
లేక్షణఁ జక్కని పుష్పకోమలిఁ
బచ్చనివిల్తుకేళి నిఁకఁ
బాయకకూడి సుఖింతుగాక పెం
పచ్చపడంగఁ బౌరజను
లందఱు నచ్చెరువందఁ గోరికల్
పెచ్చుగ నెచ్చరింప మదిఁ
బేర్చి యఖండిత వైభవోన్నతిన్.

సీ. పగడంపుఁగంబాల పచ్చటోవరియును
నపరంజికాళంజి యలరుఁ బాన్పు
బంగారుసకినెల పట్టెమంచంబును
వజ్రాల నునుజాలవల్లికయునుఁ
కుంకుమతలగడ గొజ్జంగిపూఁదెఱల్
తరమైన చంద్రకాంతంపుగిండి

చౌసీతిరతముల సవరనిమేల్కట్లు
దీపించుమాణిక్యదీపకళిక
పొసగఁ గస్తూరివేది కర్పూరపుసురటి
నిలువుటద్దంబు రత్నంపు నత్తపలుక
తళుకు దంతపుఁబావలు కలికిచిలుక
గలిగి యొప్పారుచవికలోపలికి నపుడు.

క. అల్లుం గూతుం బదఁపని
యల్లనఁ దత్పరిజనంబు నంపుచుఁ బలికెన్
మెల్లనఁ జల్లనిమాటల్
నుల్లము రంజిల్లఁ గరుణయును పట్టిల్లన్.

క. రసికులరు మీర లన్నిట
పసనిసు విధి యెఱుఁగఁజెప్ప పనిగొనుఁ డేమే
విసువక తుమ్మెద యరవిరి
కసుగందకయుండ రసముఁ గైకొనుభంగిన్.

వ.........యతనిం జవికలోపలికిం బొమ్మని విలా
సిని భానుమతి మొదలైన చెలికత్తియలం
గూర్చి పుష్పగంధినుండుమని మదనసేన
యభ్యంతరగృహంబునకుం జనియె నంత.

క. పెనుగంబంబున కేనుం
గును దార్చినరీతి తాయి గుడిమీఁదికి నో
య్యాన నడుపు భంగి సకియలు
వనితామణి........వైశ్యునికడకున్.

క. చని వాని పట్టెమంచము
కును సం గూర్చుండి లోనఁ గుందుచుఁ జెలులం
బనుల నెపంబున నోయ్యనఁ
గనుసన్నలఁ జీరుకొనుచుఁ గనలుచు నంతన్.

సీ. చూచెను వాని నయ్యాబల
చూపుల వాకొలుపం బిశాచముఁ గ
జూచినయట్లు మర్కటముఁ
జూచినపోలిక గొల్ల కేతనిఁ గ
జూచిన..........ముఁ
జూచినకైవడి దుర్నిమిత్తముల్
చూచినలీల హేయమును
జూచినమాడ్కిని జూచి రోయుచున్.

చ. కటకట! పార్వతీరమణా,
కంతుమదాపహా, భక్తలోల, నీ

హృదయంబు విన్నవోవుచు
నెదవడియున్నాఁడ వింత యేటికి ననినన్.

క. తలిదండ్రులు నిను నేమేఁ
బలికిరొ? పురిజనులు......యెడఁ
గలిగెనొ నీరసమేనియు
నలపుష్పసుగంధి నేమమైయున్నదియో?

క. కనుఁగొనము మూఁడునాలుగు
దినములనుండియును జదువఁదీఱదొ వేత్తే
పని యేమేనియుఁ గలిగెనొ
వనిత న్నినుఁగూడి చదువవల దన్నదియో?

క. గుణవంతుఁడ వన్నింటను
గణనకు నెక్కితివి రూపకలితుఁడవు సుధీ
......................భూ
మణుఁడవు మద్భక్తినిధివి చనునే యనినన్.

క. ఏ నేరము నెవ్వారిమెడఁ
గానము గురునాథ, నీదు కారుణ్యముచే
నీ నిఖిలము ననుకూలమె
యీనెలఁతుకయుందుఁగాన మహకృతియెందున్.

వ. అని మలహణుండు సుశీలు మొగంబుఁ జూచిన
నతం డిట్లనియె:

చ. మలహణ పుష్పగంధులు క్ర
మంబునఁ గూడి చరింప భూ జనుల్
కలయవి లేనివిం బలుకఁ
గా విని యందఱుఁ జాల దూఱి యా
వెలఁదుకతల్లి యల్గి యిలు
వెళ్లఁగనీయక యొక్క వైశ్యునిన్
గలిగినవానిఁ గూడుకొని
కన్నెఱికంబున కుంచె నచ్చెలిన్.

క. అది కారణముగ మలహణు
హృదయము విహ్వలతఁ జెందియిట్లయ్యెననన్
మదిఁ గంది పల్కె నాయన
ముదితలుగారోటు దుఃఖమూలములనుచున్.

సీ. పణ్యాంగనారతిఁ బాయకుండుటఁ జేసి
మధుపానగోష్ఠికి మనసుపెట్టు
మధుపానసుఖముచే మరగి మాంసమునకై
వేఁటపైఁ జిత్తంబు విడియఁజేయు

వేటపైఁ జిత్తంబు విడియ ధూర్తులతోడ
నర్థాశ జూదంబు లాడఁజొచ్చు
ననిశంబు జూదంబు లాడుచుఁ దనయిచ్చఁ
దోడ్తోన చేయును దుర్వ్యయంబు
దుర్వ్యయుండయి పరుసంబుదొనరఁ బలుకు
పలికి యంతటఁ బరదండనలకుఁ జొచ్చుఁ
గాన వ్యసనంబునకు నాదికారణంబు
తలఁచి చూడంగ వారకాంతారతంబు.

*   *   *   *   *

క. నడవగవలెఁ దగునడవడిఁ
దడయక సంసారియైనఁ; దానటుగాఁడేఁ
బడిసెట్టినె కూడగవలెఁ
గడగానక వేశ్యలిండ్లఁ గడ తేరుటకున్.

*   *   *   *   *

క. సురపతియును జందురుఁడును
బరకాంతలఁగోరికాదె పనిచెడి దోషా
కరులై యపకీర్తులఁ బడి
వరుసలుచెడి రందు రెల్లవారలు నవ్వన్.

చ. అరయఁగమానహానిధన,
హాని సమంచితకీర్తి హానియున్
బరమవివేకహానియును
బాంధవహానియుఁ బ్రాణహానియున్
సురుచిరపుణ్య హానియును,
జొప్పడునెప్పుడుఁ దప్పకుండఁగా
బరసతిగోరువారలకుఁ
బల్మఱునెంతటివారికేనియున్.

క. పరనారీసంగమసుఖ
మరనిముసము పరధనాపహరణమున నిజో
దరపూర్తి గొన్నిదినములు
నరునకుఁ గల్పోపభోగనరకము దీనన్.

క. తొత్తులఁ దగిలినవారికి
నెత్తుచెడున్ శ్రీలుచెంద వేకాలంబున్
హత్తదు మోక్షము మఱి వి
చ్ఛిత్తులగున్ మంత్రతంత్రసిద్ధులు మిగులన్.

చ. మునివరుఁడైన తేపకడ
ముండమొకం బొకయింత చూచినన్

మునుఁగును బాతకంబులను
ముట్టినమాత్రన పోవుఁ బుణ్యముల్
పనివడి దానియూర్పు పయిఁ
బాఱిన నాయువణంగు దానికా
ల్గనఁగ నొకింతదాఁకినను
గాంచును జెట్ట సురేంద్రుఁడేనియున్.

క. ఎన్నివ్రతంబులు సల్పిన
నెన్నియుపాసంబు లున్న నిలఁ దీర్థంబుల్
మెన్నేనాడినఁ గానీ
కన్నను దోషంబు విధవఁ గలలో నైనన్.

క. తోషింప నిజకుటుంబముఁ
బోషించుచు నతిథిపూజఁ బూన్చుచు గరుణా
న్వేషుండగు పుణ్యంబున
కీషన్మాత్రంబు సరియె యెన్నేఁగ్రతువుల్.

క. కులసతి శిశువులుఁ దానుఁ
దలమొలకును లేక నలిగి దైన్యపడంగాఁ
దలఁపకయుండినదోషము
కులకోటుల నరకమునను గొని మునిఁగించున్.

తావలవకున్న సౌఖ్యం
బేవలనను లేదు వలచనే దుఃఖంబౌ
కావున నన్యస్త్రీరతి
యీ వసుమతిఁగూడదందు రెఱిఁగినజాణల్.

పగట నుపవాసదినములఁ బర్వతిథుల
సంధ్యలను గాదు రతిసల్ప సజ్జనులకుఁ
బాయు నాయువు పగలచే భంగమొందుఁ
దలఁగు సంపద దుష్టసంతతిజనించు.

అతిసురతము రోగప్రద
మతిమోహము సకలహానియగు నీరెండున్
కతిపయదినముల నరునికి
నతికష్టముఁ జేయునందు రాయుర్వేదుల్.

అనుసమయంబున భద్రదత్త కూచిమార పాం
చాలాదులు, విటవిదూషకవేశ్యానాగరకాదు
లుఁ జనుదెంచినఁ గూర్చుండుమని విద్యానిధి
పాంచాలునింజూచి మదనతంత్రంబులు మీ
రెఱుంగనివి లేవు; స్త్రీపురుషులకు జాతిలక్షణం

బును, దదీయానుకూలనిర్ణయంబులును నె
ఱింగింపుమనిన నతం డిట్లనియె.

సీ. మొదలఁ గళాస్థానములు దృష్టతిథులును
జాతిభేదంబులు సత్త్వములును
ద్రవనిర్ణయంబులు బంధవిశేషచాతురి
దతియుఁగాలము వయోధర్మములును
నెఱతనంబులును యోనిప్రమాణంబులు
వలపులోల్లములునుఁగలయు తెఱఁగు
నింపులు ననురాగహేతువుల్ పరిరంభ
ణము లుత్తమాధమనాయకులును
మదనపంచాంగమును యంత్ర మంత్రతంత్ర
విధులు వశ్యౌషధక్రియల్ వెరవులెఱిఁగి
కలసి రేనియుఁ గూరిమి నిలుచు టరిది
వారిజాక్షుల గెల్వ నెవ్వరికి వశము?

వ. అయినను నే నెఱింగిన తెఱంగున విన్నవించెద
నాకర్ణింపుము.

సీ. తనువుమార్దవమును మనసుచాంచల్యంబు
తనివిదీఱమియుఁ జిత్తినికి నమరు

ఘనకుచద్వంద్వంబు కఠినాంగకములును
దృఢమగురతియు హస్తినికి నమరు
ఇఱిగుబ్బచన్నులు నిఱుపేదకౌనును
గినుకయు నరయ శంఖినికిఁ దొరయు
సరసంపుఁజేఁతలు చతురసంభాషణల్
మృదువర్తనములు పద్మినికిఁ మెఱయు
మధువువాసనయును గరిమదముకంపు
నింపుగంధంబు వికచపద్మంపుఁదావి
వలచు వలరసమలరు పల్వురుసతోడ
నండ్రు కామకళావేదు లఖిలవంద్య!

సీ. కన్నులు ద్రిప్పుచు వన్నెలు పచరించు
చూపుఁ జూపుచును భద్రుండు దిరుగు
నెదిరియిం పెఱుఁగక యీవి యొంతేనిచ్చి
తనయిచ్చ నెపుడు దత్తకుఁడు దిరుగు
మందు మంత్రంబులు మాయలు పచరించి
ఖండించి కూచిమారుండు తిరుగు
మనసులు గరఁగించి మర్మజ్ఞుఁడై రతిఁ
దేలించు సతులఁ బాంచాలుఁ డెపుడు

భద్రకుఁడు సూన చిత్తిని ప్రాణవిభుఁడు
హస్తినికి వశ్యకుఁడు మనోహరుఁడు మగఁడు
కూచిమారుండు శంఖిని కూర్మిప్రియుఁడు
కాఁగ బద్మిని మెచ్చుఁ బాంచాలుఁ డెప్పుడు.

క. శ్యామలు భద్రకుని గనుమ
చిత్రిణి పాంచాలుకుఁ జిత్రిణి నిచ్చన్
కాఁగ వశ్యకుఁ గని జన
దానిన్ గూచిమారకుండు దగ నయ్యెన్.

సీ. పద్మినీ జాతి గూఁతుకు మనుకూలుఁడు
నాయకుఁడు చూడఁ గనఁ బాంచాలుఁడు
చిత్రిణి యను కాంత చిత్రముగాఁ బ్రియుఁడు
నగుచుండు వయ్యలఁ గీడు మొన్న
వినుము శంఖిని మగని ప్రియుఁడును గూచిమారుఁడు
మాతంగినాయుడు వశ్యకుండు
నాయకుండు నా స్త్రీగమనారత
యోనిమానముఁ దెల్పు కాంత
యెరుక నాయక నెరి కేలు గోరి
దమరు భాగ్యముఁ జెందిన చాంద్రుఁడ

సతులఁ బతులను గూర్ప సంచార నిపుణ
తిరుగు నే పనులకును దూతిక ధరిత్రి.

సీ. బాలయయ్యును గళాప్రౌఢి చూపువిదగ్ధ
యొకపాటియెఱుకమై నుండు మధ్య
యౌవనంబున నుండి యతిమూఢ యగుముగ్ధ
పరుషంబులాడెడు పడఁతి పరుష
అంకైన గరఁగెడునంగనామణిశ్లథ
ఘనయనుసతి యతికఠినగాత్రి
యలిగి కీడ్పడకుండునట్టికోమలి ధీర
పతిభక్తిగలిగినసతి స్వకీయ
జార పరకీయయనియెడు చపలనేత్రి
విత్తమంతయు లోఁగొని వెడఁద్రోయు
*　　*　　*　　*　　*
వారకాంతాలలామసాధారణాఖ్య.

సీ. ఆచారధీసుగుణాన్విత మునిసత్వ
నలి నిద్దురమె కోరు నాగసత్వ
భూతసత్వయు నెందుఁ బొందదు సంతుష్టి
జడమలినాంగి పిశాచసత్వ
గంధర్వసత్వ చక్కనిది పాడఁగ నేర్చుఁ
దలఁక దేవనులకు దైత్యసత్వ

శృంగారవతి కోమలాంగి కిన్నరసత్వ
యధిపుఁ బోషించును యతుసత్వ
జడతత్తో నుంపు సతి విప్రజాతి దరయ
నధికరాజన నృపజాతి యగులతాంగి
విసుగు గను వైశ్యజాతి సాధ్వీలలామ
చతురయగు నన్నిటను శూద్రజాతిలలన.

సీ. స్వాధీనపతిక నిజాధీశు వశునిగా
మెలుపంగనేర్చిన మీననయన
వాసకసజ్జిక వరునిరాకకుమేను
నిల్లు శృంగారించు నిందువదన
పరకాంతఁగలసిన పతిచిహ్నములు జూచి
వగచు ఖండితయను వనజగంధి
రమణుండు వేళకు రాకున్నఁ బొగిలెడు
నది విరహోత్కంఠయను లతాంగి
యొరలుఁ బ్రోషిత ధవుఁ డెడయున్న పతికి
నలరుఁ గలహాంతరిత నాథు నలిగి త్రోచి
వేగుఁ బతి నిచ్చఁగానక విప్రలబ్ధ
మఱవ కభిసారికాఖ్య ప్రమ్మరును నిచ్చ.

* * * * *

క. ఏటికి మందులు మాయలు
నేటికి ద్రవ్యంబు జాతు లింతులమనసుల్
నాటుకొనవిభుఁడు చల్లని
మాటలఁ గరఁగించి కలయు మతమది యైనన్.

క. మనసెఱిఁగి బాహ్యరతులను
బెనుపుచుఁ జోఁకొర్చి యింపుబెరయఁగ నెపుడున్
దనసుఖము దలఁపకుండెడు
మనుజునిఁ బాయంగఁగలరె మగువలు జగతిన్.

సీ. మృదుమార్గమునఁగాదె కొదలేక గాడ్పులు
చొరరానిచోటులఁ జొచ్చి విడుచు
మృదుమార్గమునఁగాదె నదనదీజలములు
కొండలఁ బెగఁబాఱి క్రుంగఁజేయు
మృదుమార్గమునఁగాదె యదనెఱింగి మిళింద
మలరుల తేనియ లపహరించు
మృదుమార్గమున గాదె యదిచంద్రచంద్రిక
మేలైనపటికంపుఱాలు గరఁచుఁ
గాన మృదురీతి మెలఁగెడు మానవుండు
ంగనాచిత్తవృత్తుల లొంగఁగొనును

నఖిలకార్యంబులును వానిహస్తగతము
లెన్నిచూచిన సంశయ మింత లేదు.

వ. అని పాంచాలుండు పలికినఁ గూచిమారుం
డిట్లనియె.

క. ఒడ లలయించుక యూరక
బడలంగా నేమి తమకుఁ బ్రాభవమయ్యేఁ
గెడగూడి సతులమాయలు
నుడుగక లోఁబడఁగఁ జేయుటుచితముదలపన్.

క. తిలకంబు వాలు మందును
దలముడి బాసటముబోలు తప్పులు నేర్పుల్
గలమావటీని విధమున
జెలఁగ కమటి వారసతులఁ జెనకఁగ వశమే.

సీ. అడవులఁజరియించు హరిణశాబకములు
మరపినఁ దిరుగవే నరులవెంట
నెట్టనవాకట్టి పెట్టెలఁబెట్టిన
నుండవే ఘోరవిషోరగములు
వెరవున నొయ్యనఁ గఱపినపలుకులు
పలుకవే పక్షులు ప్రతిభతోడ

యంత్రక్రియాయుక్తి నందంద జనులకు
జ్వలతప్తలోహముల్ చల్లగావె
తారెఱుంగకున్నఁ దగవౌనె మందులు
మంత్రములును సురతమాయ లౌట
వనితలకును లేవె వశ్యౌషధక్రియల్
విటులు వలెనటంచు వెదకిరేని.

వ. ఆమాటలకు భద్రకుండిట్లనియె.

కం. సుడిగొనెడు నోటిముఱికియు
నుడుగక బలుగాలు వలచునోడలుంగల...
బడుగును గనుఁగొని నంతనె
పొడకట్టక వెడలిపోవు భూతములైనన్.

క. గరగరనై యెల్లప్పుడుఁ
బరిమళముల గ్రోఁకయగుచుఁ బైవం...
నరవిరి బాగునఁ దిరిగెడు
బురుషులఁ బాయంగఁగలరె పొలఁతులు జగతిన్.

క. తలవలువలు పులుమాయక
మెలమిమెయి న్నాఁడునాఁటి కిగురొత్తంగా

మెలఁగెడుపురుషునిఁ జూచిన
నిలుచుకయాదృష్టి యెట్టి నెలఁతుక కైనన్.

గీ. చివ్వగుణము విడిచి చిలుకెత్తురితీపు
గానిపించుగాలగాని రీతి
తెరవతలఁపు మచ్చ మెఱఁగి యల్లనఁ దీయ
నేరకున్న యతఁడు నీరసుండు.

వ. కావునఁ గూరిమిసతులకు నలంకారంబు మూ
లంబని భద్రుండు పల్కుటయు దత్తకుం డిట్ల
నియె.

గీ. రమణి దనయిచ్చఁ గలయు కొంతయును లెస్స
దాన సౌఖ్యంబుఁ దలఁచుట గాని త్రోవ
చెఱకు నలినలిగాఁగను గొఱికి రసము
క్రోలుజాడల వెలయింపఁ గోర్కు లలరు.

క. వదనమున నమృతరసమును
హృదయంబునవిషమునుని చె నింతులకు నజుం
డదిగాదె యధర మానుచు
హృదయము తాడన మొనర్తురెఱఁగినజాణల్.

క. ఉల్లివలెఁ బెక్కుపొరలై
నల్లివలెన్ నిద్రఁ జెఱిచి నమ్మిన దాఁకన్
బల్లివలెఁ గాళ్లఁ బెనఁగుచు
వెల్లివలెన్ గడవఁబాఱు వేశ్య ధరిత్రిన్.

గీ. రణములో దేజినెక్కుడు రౌతుఁబోలి
యతివ మరుపోరఁ బెల్లార్చి యంటవ్రేసి
కలయనేర్చిన గోర్కులు గలయుఁదాఁక
యూరకేలబ్బు మదనసాయుజ్యపదవి.

క. కూరిమి దన మదిఁ గలిగిన
నేరము లెంచంగవలదు నెలఁతలవలనన్
తోరవు దిరిసెననూనెన్
సారపు దేనియలు తేలు చవిగొనునెడలన్.

క. ధన మీయవలయుఁ దొలిఁ దొలి
జన మీయఁగవలయుఁ బిదప సరసులు ధరలో
ధనమును జనవును వెలిగా
వనితల లోఁగొనఁగ వశమె వనజజుకైనన్.

క. లోభాత్ము నొల్ల రతివలు
లోభాత్మునిఁ జేర రెండు లోకులుధరలో

లోభాత్ముఁ డుడుగు ధర్మము
లోభం బపకీర్తి నరుని లోఁబడఁ జేయున్.

క. ఆకుల వ్రాఁతలు నమ్మక
కోకలు రూకలును వెలిగఁ గూర్తు రటంచున్
గీకలకు వచ్చువిటుగని
కూకులువ(న)త్తులునుగో వెగొంతులమననుల్.

వ. అని దత్తకుంపు పలికిన విటుం డిట్లనియె.

క. కులసతి సంతానార్థము
నిల దాసీసంగమంబు హీనము పరకాం
తలు హానియనుచుఁ గాదే
వెలయాండ్రస్సృజించె నజుఁడు విశ్వములోనన్.

క. వెఱపుడిగి యిచ్చవచ్చిన
తెఱఁగునఁ గలయంగవచ్చు ధృతి వారస్త్రీ
చెఱకు నడు మనిన నందున్
గొఱఁత మొయఁదియనుభవించుగుణగణ్యులకున్.

క. దివిజులకును రంభాదులు
భువిజనులకు వారసతులు భోగాస్పదలీ

యువిదలఁ గూడెడిభాగ్యము
లవిరళపుణ్యులకుఁగాక యబ్బునె తెలియన్.

చ. క్రతువులు చేసి యాగమని
కాయము లభ్యసనం బొనర్చి సు
వ్రతులగు భూసురోత్తముల
వారితనిర్జరకామినీకుచో
న్నతపరిరంభసౌఖ్యముల
నాసల నీనెడివారకామినీ
రతిఁ ద్యజియించువారలు తి
రస్కృతు లెన్నఁగ ముజ్జగంబులన్.

క. కలయికము లెఱిఁగి విటులం
గలయుచు ధనమానమిగులగలుఁగకఘనులన్
ఖలులన్ సరిగాఁ జూడక
మెలఁగెడు వారాంగనలనుమెచ్చఁగవలయున్.

క. అని విటుఁ డాడిన మాటకుఁ
గనలుచు నాగరకుడనియెఁగటకట నేఁడీ
వినరానిమాట నీచే
వినవలసెఁ బీనులందు వీఁడెడి భంగిన్.

క. వాసి చెడుదాసివలనఁ
గాసును వీసంబు వేశ్యకతమునఁ బోవుఁ
దోసంబు విధవ పరసతి
యేసుఖకారిణి యటంచు నింద్రుం డనఁడా.

క. మగనికి వెఱవక యింటికిఁ
దగఁదానేకర్తయగుచుఁ దత్పరవృత్తిఁ
వగగలదై వెలిఁదిరిగెడు
మగువం గెడగూడువాఁడు మదనుఁడు గాఁడే.

క. విను వింతలైనసౌఖ్యము
లనుబొందుచునెపుడు వేడ్కలనుదనియుచుఁదా
ననువరియై పను లెడపుచుఁ
గని తిరిగిన నేమిప్రాప్తి కామ్యార్థంబుల్.

వ. అనిన విదూషకుం డిట్లనియె.

గీ. తొత్తువలనఁబోవు దొరతనం బంతయు
వేశ్యవలన నర్థవితతి యణఁగుఁ
బరవధూటివలనఁ బ్రాణంబు పై వచ్చు
విధవఁబొంద మేలు విరహులకును.

* * * * *

గీ. అనిన నడ్డగించి యానో విదూషక,
తగును మెచ్చ నీకుఁ దగినవారి
దొరవు చాలుఁజాలు దొలఁగుమంచు నదల్చి
కొనుచు పీఠమర్దకుండు పలికె.

క. వాసికిని వేశ్యఁబొందిన
గాసులు చేదిగును సుగతి గలుగక పోవుఁ
మీసాలమీఁది తేనియ
దాసియకా కితరజనులఁ దలఁపఁగ నేలా.

క. పీడియ ముడుగదు గుద్దుల
కోడదు గాఢంపురతుల కులుకదు కలలోఁ
జూడదు గరగరికలు మఱి
యీడా దాసికిని జగతి నేకామినులున్.

క. కాసులు దెమ్మని యడుగదు
చేసన్నలవచ్చు రతికిఁ జేరగ నెపుడున్
మూసిన ముత్తెముఁ బోలెడి
దాసి నుదాసీన మాడఁదగ దెవ్వరికిన్.

వ. అని పీఠమర్దకుండు పలికినపలుకలకు సుశీలుం
డిట్లనియె.

క. శ్వేతాదులు కైవల్యం
బాతతమతిఁగనిరి వేశ్యలందునె కాదా
జాతియు నీతియుఁ గలిగిన
యాతెఱవలపొందువలన హానియుగలదే.

వ. అనిన విని మల్హణుం డక్కథ యెఱింగింపు
మనిన.

మ. సరసౌదార్యవినిర్జితామరగవీ
సంతానచింతామణీ
వరపాథోధిశశాంక శాంకరపద
ద్వంద్వార్చనాసంతతా
దరసంవర్ధితగోత్ర గోత్రరిపుసా
ధారణ్యసంపూర్ణభా
సురభోగాస్పదశోభ శోభనమహా
చుండిస్థలగ్రామణీ.

క. జంభాహితవరకుంభవి
జృంభితదోర్దండసత్త్వసింధుగభీరా
శంభుపదపద్మలీలా
బంభరసోమాంబికాతపఃఫలరూపా!

మాలిని

విమతజనవిఘాలా వేదమార్గానుకూలా
శమితసకలదోషా సాధురత్నావిభూషా
హిమకరసమరూపా యిద్ధబాహుప్రతాపా
నముచిమథనభోగా నవ్యపద్మానురాగా.

గద్యము.

ఇది శ్రీమత్సకలసుకవిమిత్ర సోమయామాత్య
పుత్త్ర సరసకవితాధుర్య యెఱ్ఱయనామధేయ
ప్రణీతంబైన మలహణచరిత్రం
బను మహాప్రబంధంబునందు,

ద్వితీయాశ్వాసము

సంపూర్ణము.

శ్రీః

శృంగార మల్హణచరిత్ర

తృతీయాశ్వాసము

క. శ్రీరంగధామమంగళ
కారణకరహాటలాటకర్ణాటకగాం
ధారనరనాథకృతస
త్కారగుణౌన్నత్య చుండికాళామాత్యా.

వ. అవధరింపుము సుశీలుండు మల్హణున కి
ట్లనియె.

సీ. అవని నవంతికయను పట్టణంబున
వెలయ శ్వేతుండను విప్రుఁ డొకఁడు
తలిదండ్రిమాట వీనులఁ జేర్పఁ డెన్నఁడు
గురులయానతి యన్నఁబరుస నౌను
బాంధవులన్నను బరిహాసములు సేయు
విద్వాంసు లన్నను వెక్కిరించు

పెద్దలఁ గన్నను బ్రేమముల్ పల్కును
మహానులఁ బొడగన్న మండిపడును
దైవతాంతర మన్నను దప్ప నాఁడు
జపతపంబులు దలఁచినఁ జప్పరించు
క్రతువులన్నను మాటకె కల్లలాడు
నతిథులన్నను మండుచు నడిచిపడును.

సీ. దరిబేసులన్నను దద్దయుఁ గొనియాడు
జైనులగన్నను సంతసిల్లుఁ
గుచ్ఛితకాంద్రన్న గొండాటములు సేయుఁ
బాషండులన్నను బరిణమించు
మాతంగు లన్నను మఱిచేరరమ్మనుఁ
బలుగాకు లన్నను భక్తిసేయు
భాండికులన్నను బాయఁ డేప్రొద్దును
గుండగోళకులన్నఁ గుస్తరించు
జార-చోరులఁగన్నను సంతసిల్లుఁ
గట్టుపోతులఁ బొడగన్నఁ గౌఁగిలించు
నేభ్యరాసులఁ బొడగన్న నిచ్ఛగించు
దూషకుల గన్నఁ దెగఁబాసి తొలఁగఁ డెపుడు.

చ. వెలితలబుట్టమందులిడ
వేదులుబెట్టును జూదమాడ ని
చ్చలు చని జూదకట్ట కడ
సారెకు నొడ్డున కోడిపోరు లే
బలితపుటాటకైనఁ బయి
పందెము పెట్టును జాగిలంబులుఁ
వలలు ఘటించి వేఁటనని
వంచన లేక వధించు జీవులన్.

గీ. కుడువఁగూర్చుండి యప్పు డాకూటికడను
జందె మొకచేతఁ బట్టుక సంధ్యవార్చుఁ
గాళ్లుచేతులు నెన్నఁడుఁ గడుగుకొనఁడు
విడుచుఁ గాల్మడి నిలుచుండి నడచినడచి.

సీ. మరపిసన్న్యాసుల మాచకమ్మలఁగూర్చి
తలవరులకుఁ జెప్పి దండుగోర్చు
తివిరికొత్తములొద్దఁ దీర్ఘవాసుల నిల్పి
పరిహాసములు చేసి బంధు సేయు
వెస దిగంబరులకు వీర్యంబు గల్పించి
సంతలఁగదియించు సాధుఁబోలి

పరచుటిల్లాండ్రను బైకొని భ్రమయించుఁ
దనుఁదానె భ్రమయించి ధనము దివియు
మెరసిపో నింటివారల మేలుకొల్పి
తవిలి దొంగలచేతికి దాళ్లనిచ్చి
రూఢిఁదాతను గొంతిగొట్లాడఁ బెట్టి
నిక్కి తననీడఁ దనుఁదానె వెక్కిరించు.

సీ. పాంచరాత్రికమన్నఁ బాడును దిరునామ
మరిగూడుకొని యడియఁడ నటంచు
బంతిపఙ్క్తిమటన్న బరువెత్తు బూడిదె
పెండెకట్టులు చాలఁ బెట్టుకొనును
కాకొల్లిపరసన్నఁ గదలును నెదురుగాఁ
దలవిరఁబోసుకొ దాటుకొనుచు
శివసత్తి చెమ్మన్న గవుదలు మెడనిండఁ
బూతచెందిరమును బూసి వెడలు
చెలఁగి రాజులతంతన్న చిమ్మటరుగు
బడుచుగల పాటఁబాడుచుఁ బాత్రలాడు
బొలుచు షడ్దర్శనంబుల పూతకొక
యనఁగఁ జరియించుచుండె నయ్యవనిసురుడు.

సీ. వలను మీఱఁగఁ జంద్రవంకతోఁ దిరునాము
పెట్టి గంధపుగీరుబొట్టమర్చి
నడుమ విభూతి నిండఁగఁ బూసి యాలోన
జుక్కబొట్టును దిరుచూర్ణమునిచి
చిగురుగోళ్లను జాఱు సిగ నిక్కఁగావేసి
కదలిపూ ఱేకులు గానఁ జెరివి
నెఱికదుప్పటి కొంగు నేలజీరఁగఁ గప్పి
వెలిదూలగోణాము వేళ్లనిడిచి
కప్పవెట్టిన మునిసంజ్ఞ కడలః విడెముఁ
జప్పరింపుచు బెదవులు సందుకొల్పి
గిరుకు సంబువు కాళ్లను నొఱయ మెఱయ
నిక్కుచును నీల్గుచును వట్టినీటుతోడ.

సీ. జంతలఁగనుఁగొన్న సరసంబులాడుచుఁ
జెడిపెలఁగనుఁగొన్నఁ జేరఁజనుచు
ఖాండీరులనుగన్నఁ బ్రాణంబులొసఁగుచు
దాసకాండ్రనుగన్న నాసపడుచు
దేబెలఁ గనుఁగొన్న వాబల్మిఁ జూపుచు
దాసికత్తెలగన్నఁ దారసిలుచు

దాసిజనముఁగన్నఁ దకపికల్ వెట్టుచు
ద్రాగుఁబోతులఁగన్నఁ దనిసినగుచు
జారులను గన్నఁ జప్పట్లు చఱచుకొనుచు
వేశ్యలను గన్న మోముల వ్రేలఁబడుచు
బందెతలఁగన్నఁ గదలక యుండగొనుచు
వింతయునుగన్న దూరంబు వేగజనుచు.

క. మరగి కడునప్పురంబునఁ
దిరుగుచుఁ బెనులెస్స దేశద్రిమ్మరి యనఁగా
బరికించి యెల్లచోటుల
వెరవారగ వెఱ్ఱివేసి విరిసినపిదపన్.

క. విటతాటకియను లంజెయు
సటలంబడి సొక్కి సొక్కి సదమదమై తా
నటునిటుఁ బోవను జాలక
చిటిముడిచేఁ గాసులెల్ల చెల్లఁగఁ గొఱకెన్.

క. శతవర్షంబులు వెళ్లిన
యతికష్టపు జంతుగాన నదియుఁ వానిఁ
గతిచెడి నవ్వక పిలువఁగ
బతిచెడియయ్యింటిపొందుఁ బాయకయతఁడున్.

చ. మునుకొని పట్టుగోఁజ్జెయల
 మ్రుచ్చిలి రాత్రులఁ దెచ్చియిచ్చునో
య్యానఁ దెరవాటుగొట్టి కల
 యర్థము దానికిఁ బెట్టుకావటం
గనలుచు రేయునుం బగలుఁ
 గట్టెలు నీళ్లును మోచు పారునే
పనులకుఁ దానె పంచఁగల
 పాటులనుంబడు నెల్లిభంగులన్.

చ. తటతట దంతకాండములు
 దాఁకగఁ బ్రక్కలు వీపు వంపఁగా
జొటజొట నీళ్లముక్కులను
 జూడ్కులఁ గ్రమ్మఁగఁ గాళ్లఁ జేతులన్
చుటచుట గోరబోర నెటు
 చూచినఁ దానగు శీతవేళలన్
దుటదుటఁ బాఱుచున్ బనులు
 దూకొనిచేయును దానికెవ్వఁడున్.

ఉ. ఎండను భూమి వత్సలయి
 యెల్లెడ శేషఫణామణి ద్యుతుల్

గాఁడకరప్రభం బెనుపఁ
    జాలి తృణంబు తరుప్రకాండముల్
మండఁగఁ బొట్టయుం దలయు
    మాఁడఁగ నిప్పులు చల్లువేసవిన్
కొండల కేఁగి యాకలముఁ
    కూరలుఁ గాయలు దెచ్చు దానికిన్.

చ. పిడుగులు వ్రేసి నల్గడల
    బ్రేలిపడన్ బెనుగాలి రువ్వనన్
సుడివడఁగొట్ట మేఘములు
    జోరున బాములు వ్రేల గట్టిన
ట్లుడుగక మిన్ను దూటుపడె
    నో యన బెన్ జడివట్టిమోఁదఁగా
జడియక వానకాలమున
    సారెకుఁ జేయును దానికిం బనుల్.

క. తలమొడ లెఱుఁగక యీగతి
వలచికిడుం దిరిగి దాని వలఁబడి దానున్
పలుకాల నిలువఁదీఱక
మెలఁగంగా నొక్కనాఁడు మెలఁతుకయంతన్.

క. తలఁకపక యా[illegible]స్త్రిం
బలరఁగ నయ్యశ్వమ్మునా [illegible] దీనా
తలఁప వనప్రముఖ [illegible]
దలఁకుచుఁ దానున్న నిశాటుదాఁ[illegible]నమున్.

గీ. పాటినగరిత్రోఁటప్పైఁ గానఁబన్న [illegible]
వారికన్ను [illegible]
కోట వెలుగు [illegible]
విరులు చాఁ [illegible].

క. తడవాయె ననుచుఁ గామిని
కడుఁ దిట్టినొ మిన్న కేనిఁ గట్టినొ [illegible]ముల్
వడి నేమి సేతు నిఁక నని
వడి దప్పకయుండె నతఁడు [illegible].

క. మంకుతనంబున హేయాప్పఁ
బంకములో నొక్కఁ [illegible] [illegible]
శంకించి తివియ నోడుచు
శంకరు కర్పణమటంచుఁ జనియును [illegible].

వ. చని ముందటం బెట్టిన మం[illegible] [illegible]
వుండుట కేమినిమిత్తంబు, అ[illegible] విచిత్ర[illegible]బున

బుట్టిన నిన్నుఁ బావనుని జేసితి కృతఘ్నుండవై మఱచితే యని యదల్చిన నతండును గజగజ వణంకి యియ్యపరాధంబు సహింపుమని పదంబులఁ కెఱఁగిన శిరంబుఁదన్ని విదల్చుకొనుచుఁ గోపావేశంబుననుండె నంత వనపాలురు మేలు కాంచి తలవరుల కెఱిఁగించిన.

క. కొలకొలన పట్టు నేచని
యిలుచుట్టుక వాని దాని యిలఱేనికడన్
తలవరుల నిల్పి వారల,
దలిరులునుం దెచ్చి చూపఁదగునే యనుచున్.

క. ఇలఁ దిట్టుకొంచు మోదుచు
నులుకం గదియంగఁ గనలి యుద్యానములో
పలి కెట్లు వీఁడుచొచ్చెనో
తలఁ కించుక లేక యనిన ధరణీశుండున్.

గీ. చంపవలదు వీండ్ర సర్వస్వమును గొని
విడిచి యిప్పురంబు వెడలఁద్రోయుఁ
డనినఁ దలవరులును నట్లె వారలచేతి
విత్తమెల్లదోఁచి వెడలద్రోఁయ.

క. అర్థము తాను గడియించు తాను
నర్థంబును దాఁ గడించునది యాయున కా
వ్యర్థంపు ముండ సమార కె
యర్థమునకుఁ బాగిలిపోగిలియును వ్రలుకొంగ గేఁ.

వ. అంత నతండును దన్వాయోగసేవనం బ్రాఁగి
శరీరంబు దొఁ అంగుటయు యమకింకరులు
బలిచెంచి వానిఁ బట్టుకొని పోయి జమునిముం
దటం బెట్టిన బిట్టుమిట్టిపడి యతండును.

గీ. చిత్రగుప్తులఁ బిలిచి యూఁచడుగు చేసి
నట్టిదోషంబు లేమేమియనిన వారు
కవిలె వీక్షించి వానిపైఁగసరికొనుచు
దేవ వినుమని చెప్పిరి తేటపడగ.

సీ. పశుహత్య లన్నను బదునేడువేలు
స్త్రీహత్య లన్ననుఁ జెప్ప నరిది
శిశుహత్య లనిన నెంచెదము మేమన రాదు
బ్రహ్మహత్యలు వే లపరిమితములు
నర్బుదంబులు దాటు నటు భ్రూణహత్యలు
చౌర్యవర్తనములు సంఖ్య గడుచు

పరదార సత్వముల్ పరికింప మితి లేవు
తక్కుదోషంబులు లెక్కలేవు
కడలి తరంగములైన నుడుగణంబైనను
నిసుకరాసులైన నెంచవచ్చు
వీఁడు చేసినట్టి వివిధపాతకములు
తలఁప బ్రహ్మకైనఁ దరము గాదు.

వ. అనుటయు దండధరుండు మండిపడి వానిం
జూచి నిజకింకరులతో నిట్లనియె.

సీ. పరసతిపై దృష్టిపఱపినఁ గన్నుల
నెఱ్ఱఁగ్రాఁగినయట్టి యినుముఁబోయుఁ
డితరాంగనలయిండ్లఁ కేఁగిన పదముల
నాటుఁడు క్రొవ్వాఁడి నారసములు
మొనసి యొండులసొమ్ము ముచ్చిలుచేతులఁ
జొనుపుండు సూదులు మనిపి నినిపి
యన్యకాంతలచన్ను లానినయురమున
నెత్తుఁడు కరఁగిన యినుపముద్దఁ
జేరి కొండెంబు నొరులకుఁ జెప్పినట్టి
జిహ్వఁగత్తుల నింతింత చీఱి విడుఁడు

నెంచి యనాన్యాంబువిత్తీ మార్జించినట్టి
కుటిలదేహంబు అంపాగనోయుం డెప్ప

గీ. ఇతరకాంతలం దనతోడ నివ్వగించి
యుండిసుదినాలు నలుగగ నొడ్డుకొన
యాల్లచోటులఁ గ్రాంగిన యొట్ట లోహ
పాత్రి నెట్టుడు కమ్రంగ్రంగి ఫనమ్మునా

సీ. పెట్టుడు కాంచన దప్పకి
పండుటలు మల్లెగ్రేంత నాపెట్టె
గొట్టుడు కర్పూరంబునిడు
ప్రత్తి గ్రొప్పుడు బిల్లగాంచి
గిట్టుడు గొంగడాగోల ముదు
గోళ్ళను సుత్తుడు తొత్తిలోహా
నట్టెను జేత పొట్టనిడి
చర్మముం జీయుడు తిత్తి వోట్టుం

వ. అనుటయు దేవా! యూరింటి కొక్కనా
త్రంబున వేశ్యకుం బూపులు గొని
నపాత్రస్థలంబున నొక్కపుష్పంబు
తనకుం గాఅగామి శివార్పణంబు

చెప్పిన మహాభుజంగంబునకు బజనిక చూపి
నట్టుం బలె నమ్మాటకు నుపశమించి యతని
నీరాత్రి రంభాసంభోగంబు చేయించి పిదప
దండంబున దండింపుఁడనిన వారలు దండధరు
నానతిం జని యావృత్తాంతంబంతయు నెఱుం
గ రంభ కొప్పంజెప్పిన నారంభయు నతని
యభ్యంతరగృహంబునకుం గొనిపోయి.

గీ. హంసతూలికపాన్పుపై నతని నునిచి
యుచితగోష్ఠుల మెల్లనె హృదయ మెఱిఁగి
యిష్ట మొనరించి యధిక సంతుష్టుఁ జేసి
బుద్ధి చెప్పంగఁదొడఁగె నప్పువ్వుఁబోఁడి.

* * * * *

క. ఒకపుష్పము సర్వేశ్వరు
నకు నిడి కాంచితివి నీవు నవ్యసుఖం బి
ట్లికటా శివు నర్చించినఁ
బ్రకటంబుగఁ బడయరాని పదవులు గలవే!

క. ఈయింద్రుఁ డీ కుబేరుం
డీయసురపుఁ డీయగస్త్యుఁ డీపద్మభవుం

డీయురగశాయి మొదలుగఁ
గాయజహారుసేవఁ గాచె ఘనులై రేపున్.

క. అన రంభత్తోడ వాఁడి
ట్లను నా కివియేల యింక నతివా, నీతో
డనుగూడు సౌఖ్యమునకును
బ్రణుతింపగ నజహరేంద్రపదవులు సరియే?

వ. అనుటయు రంభ వానితో నిట్లనియె.

గీ. ఉఱకె త్రెడ్డునాకి యుపవాసమునెడిగిన
ట్లేల చిన్నపనికి నింతవినఁగ
హరుని నాల్గుజాము లర్చింపు మఖిలసౌ
ఖ్యములు దాన నీకు నబ్బఁగలవు.

* * * * *

గీ. సౌఖ్యమనుభవింప సంతతపుణ్యంబుఁ
బోవు మూలధనము పోయినట్లు
వరుసఁ బుణ్యధనము వర్ధిల్లునట్లుగా
నిత్యసౌఖ్య మంద నేర్చు టురవు.

* * * * *

గీ. మలముఁ దోలు నెమ్ముకలును శ్లేష్మంబును
మొదలుగాఁగనైన ముఱికి డొక్కఁ

జూచి లంజెలెల్లఁ జొక్కుదు రూరక
యిందువలన సౌఖ్యమేమిగలదు.

గీ. జనకునాన సీత జనయిత్రి మీఁదాన
ప్రాణసఖునియాన భర్తనాన
గురువులాన శంభుఁగొలువవే యనవుడు
మూర్ఖుఁ డతఁడు చెవులు మూసికొనియె.

గీ. అపుడు రంభసూచి యుల్లస నవ్వుచు
నూరకున్నఁ బలికె వారిదాసి
స్వేతమయ్య, చనవుఁ జేకొను నామీఁది
యాన సేయవయ్య, యొక్కమాట.

గీ. నొచ్చి యుల్కిపడుచు విదలించుకొని లేచి
యింతమాత్రమునకు నింతయనినఁ
జెప్పు మేమియైనఁ జేసెద నీమాట
యనిన రంభ పలికె నతనితోడ.

క. అచలస్థితి బాహ్యాంత
శ్శుచివై యీనాల్గుజాలు సోమార్ధధరున్
రుచితోఁ బూజింపుము కృ
ష్ణచతుర్దశి నలుప మేలు జాగరమునకున్.

క. పరమేశునాఁటి రాత్రిన్
బరికించినఁ దమకు నిలుచు ఘోర మటంచున్
దురితంబులు నిద్రాకృతి
సురమునిముఖ్యులకు నైనఁ జూడ్కుఁ గ్రమ్మున్.

వ. అని చెప్పి రుద్రాక్షభూతిభూషణుం గావించి నిజోద్యానమున నున్న శివలింగంబునకు మ్రొక్కించి గంధపుష్పాక్షతలు, ధూపదీప నైవేద్యంబులు సమర్పించి సర్వేశ్వరున కర్పించుమని యతనికరంబున కొండొండ యందిచ్చుచుం బ్రియంబున.

సీ. అర్కపుష్పంబుల నభవునిఁ బూజింపఁ
బరధనాహార మహాపాపమణఁగు
దూర్వాంకురంబుల శర్వునిఁ బూజింపఁ
బరసతీసంగమపాప మణఁగు
తులసీదళంబుల ధూర్జటిఁ బూజింపఁ
బరనిందచేనైన పాప మణఁగు
మారేడుదళముల మఱి శివుఁ బూజింపఁ
బ్రహ్మహత్యాదిక పంకమణఁగు

సప్తగంధంబుల నభవునిఁ బూజింపఁ
బరహింసన క్రియాపాపమణఁగు
ధూప మర్పింపఁ గలుషనిర్ధూమకరము
దీప మర్పింప నజ్ఞానతిమిర మణఁగు
నక్షతలఁ బూజసేయఁ గామ్యార్థమొదవు
భవునిభావింప సాయుజ్యపదము గలుగు.

క. వెలిదమ్ములఁ గెందమ్ములఁ
గలువలఁ జెంగల్వవిరులఁ గాంచనములఁ దు
మ్మిల మఱి దుత్తూరంబులఁ
గలయఁగఁబూజింపుమఖిలకలుషములణఁగున్.

క. విమలంబుగ నైవేద్యము
నమరఁగ సర్వేశ్వరునకు నర్పించిన రా
జ్యము గల్గు వీడియమ్మున
నమితంబుగ సౌఖ్యమొదవు ననవరతంబున్.

గీ. అనఁగ నతఁడు శివుని నట్ల నాలుగుజాలు
నోజ మేలుకాంచి పూజసేయ
వేగ వచ్చినంత వేవేగ జముభటుల్
వచ్చి రంభ యింటివద్ద నిలిచి.

మత్తకోకిల॥

నిన్న నే మాట నిచ్చితిగాని
నీచుఁ డెప్పు-డేమన్న నా
చిన్న వారలకుఁ జెప్పనేనియు
నల్లవాఁడని యెంచక
కన్న బిచ్చియుఁ బాసె భూమిని
కరుణముగదాను జేఁగి రిఁ
సన్న వర్గముఁ బ్రేమఁ జెప్పిన
సమ్ముఖంబునఁ జెప్పినన్.

గీ. జముఁడు మండుచు నాపైని జూచె నని
యరుగుదేరంగ శివదూత లరిగి రెలమి
వరవిమానంబుఁ గొనుచును వచ్చుటయును
జూచి వెఱఁగంది మదిఁ గుంది చోద్యమందె.

క. భూతపతియాజ్ఞఁ దప్పిన
నాతత మతఁ డగ్గవచ్చు నగు నేమిటికిన్
పాతకున కడ్డ నేటికి
నీతెఱఁ గెఱిఁగింపుఁ డనిన నంతయు వారల్.

క. శివరాత్రి నాల్గుజాలును
శివునిం బూజింప నొండె శివనామంబుల్
శివలాంఛనములు దాల్పను
శివుఁ డతఁడేకాక మర్త్యజీవుఁడె చెపుమా.

వ. అనవుడు నజ్జముండు శివదూతలతో మును మార్కండేయునికై శివునిచేతం బడినపాటులే చాలు మీమహాత్త్వంబు నెవ్వరెఱుంగం జాలుదు రని నమస్కరించి జముండు నిజస్థానంబున కరిగె నంత నాశ్వేతుండును విమానారూఢుండై శివునిసన్నిధికిం జని సాష్టాంగదండప్రణామంబు లాచరించినం జూచి సర్వేశ్వరుం డతనికిఁ బ్రమథపట్టణంబుఁ గట్టంగా వునను త్తమగుణంబులుగల వారాంగనలంగలసినవారలకు మోక్షంబు సిద్ధింపకుండునేయని సుశీలుండు చెప్పిన విద్యానిధియు నది యట్ల తప్పదని యందఱ నుపచరించి పొండనియనిపిన వారును మలహాణుండును జనుదెంచి రంత.

క. ప్రాచీవధూలలామ ప్ర
తీచీ సతిమీఁద నగవుదీపింపంగా

పైచిని మణికంకణముల
ప్రాచుర్యస్ఫురణ నరుణ పద్మాతపత్రాలిక.

క. ఇనుఁ డపరజలధి కేగె నహా
ద్యునఁ దోఁచిరి సంపునదా పొలుపొంద సఖిఁ
బనుదంతికి నిగనాకం
గనకపుఘంటికలు సురలు గట్టిరొ యనఁగన్.

క. వలిచంగావులుఁ గపురపు
గుళికలు పరితాపఁ మణఁచుకొఱకై దివిజుల్
మలమాను కొనగుచ్చిరొ యన
నెలకొనె నీరసముతోడ నింగిం జుక్కల్.

మ. అట కాంచెన్ ఘరణేసుతుండు ననసం
ధ్యావేళ వేలాగ్రస
ర్యటనేందీవరసాంద్రకందళమరం
దానందఘారావళీ
నటదిందిందిరబృందతుందిలసదా
నందేందిరావందివి
స్ఫుటగానామృతసారసారముఁ గను
ద్భాసారకాసారమున్.

చ. (?)వ్రతమున లోన దేఁటి యను
షట్ ముకుళించెడి తమ్మి యొప్పె నా
రతి సఖినిం బరండి వల
రాజు రవాజు రథాంగరావముల్
హితమతి నేకతంబ తగ
నిందిరనర్తనశాల యానిశా
పతి చెలిఁజిక్కి కూయు పసి
బాలికఁ బొంద వధూటియో యనన్.

సీ. ఇంచుపయ్యెదక్రేవ నించుక గాన్పించు
శచిదేవి దాపటికుచ మనంగ
విరహులపై దండువెడలంగఁ దమకించు
వలరాజు కెంపుగోవడ మనంగ
ఘనజగన్మోహనగంధచూర్ణం బిడ
రంజిల్లురత్నకరండ మనఁగ
సమరేంద్రముఖ్యు లొయ్యనఁ గ్రోలనిచ్చినఁ
గొమరారు నమృతంపుఁ గుంభమనఁగఁ
గాయసిద్ధికి సిద్ధసంఘంబు లెల్లఁ
గూర్చుసిద్ధరసంబుల ఘుటికయనఁగ

సమరు రతిదేవిమోముఁగెంటద్దమయి మనఁగ
నిండుఁ డుదయించె లోకనానాదముగను.

వ. అంత నామహాబాహుండును సంధ్యావిధ్యుక్తకృత్యం
బులు దీర్చి పుష్పగంధి నారాచి సుమేల
తోడ నిట్లనియె.

క. ఉడుగని విరహానలమునఁ
బడి వడఁ గమునోర్చి మిగుల బడలినవారిఁ
గెడఁగూర్చుకంటెఁ గార్యము
వడిఁ బాసఁ దలఁచుకంటెఁ బాపముఁ గలదే.

సీ. విరులు గంధంబు మిగులను వట్టి యాసను
చెలులపాటలు చెప్పులకుఁ జేదపాలగును
ప్రాణపదమైన యంగనఁ బాయుకంటె
మఱియు దుఃఖంబుగలదో యుమ్మాహఁ దలంచు.

ఉ. మక్కువఁ బుష్పగంధి పుర
మర్దనుసన్నిధి నాటలాడి తా
నిక్కువ కేఁగుదేరఁగ ర
తీశ్వరు పట్టపుశేనుఁగో యనన్

జెక్కుల మించు తేజమును
సిబ్బెపుగుబ్బలు మందయానముల్
చొక్కపుఁ గాంచికారవము
సొంపును నామదిఁ బాయదెవ్వడున్.

చ. నిలిచినయట్టితావునను
నిల్వఁగ సైఁపదు డెంద మెంతయు
గలచినయట్టు లయ్యెడును
గంటికి నిద్దురరాదు దేహమున్
గొలుపక లేచిన ట్లగుచుఁ
గ్రమ్మరిలంగను సైఁపవచ్చునే
కలదొకో పుష్పగంధి నిఁకఁ
గన్గొనుభాగ్యము నాకు నిమ్మెయిన్.

వ. అనుటయు సుశీలుండును మలహాణునిం జూచి పుష్పగంధి జనయిత్రి హృదయం బరసివచ్చెదఁ జింతింపకుండుమని యతిరభసంబునం జని మదనసేనం గనుంగొని యిట్లనియె.

క. ధనము గడియింపవచ్చును
వినుమెవ్వరికైన మంచివిద్యయుఁ బుణ్యాం

బును గీర్తి గలుగుఁ బొందులు
వనితా, ఘటియింపరాదు వసుమతిలోనన్

క. మలహాణ పుష్పసుగంధులు
వెలయంగాఁ గూడి చదువ వీనుల కింపై
యలవడు పరమానందము
తలఁపఁగ నిపుడేల పాసి తక్కరో, యనినన్.

క. నెట్టుకొని వట్టి మాయలఁ
బెట్టకుమీ నీవు మీనుపిల్లలకేఁతల్
పుట్టించి వేయుమాటలు
వెట్టక మరునైనఁ బూట పిల్వఁగ నీయన్.

సీ. కుదువఁ గట్టలేదు కొండిక తనవంక
వట్టి నింద పడఁగవలసె నుఱక
చదువ దయ్యె మెఱుఁగుఁ జాలును బదివేలు
వచ్చె నతనిపొందు వలదు మాకు.

క. మలహాణు సుద్దులు చెప్పకు
తలఁపఁగ వెనుకటివె చాలుఁ దక్కినవేమో
తెలుపుము పురిలో వార్తలు
కలిపోసిన నుట్లవంకఁ గనుఁగొనఁ దగునే.

ఉ. ఎక్కినవానికిం గుఱుచ
యేనుఁగటన్నవిధంబు దా మదిం
బొక్కుచు నల్లనాఁటి మన
పుష్పసుగంధి యటంచుఁ జూచెనో
మక్కువగల్గెనేని వెడ
మాటలు మాయలు మాని గ్రక్కునన్.
రొక్కము వేయుమాడ లిటు
రోవెలఁ దెమ్మను మొక్కపూటకున్.

వ. అనుటయును సుశీలుండు పుల్లసిల్లి యేదియు నాడలేక మగుడంజనియె. పుష్పగంధియుఁ జాలమార్గంబునం జూచి పురపురం బొక్కుచున్న నతిమూర్ఖుండైన యవ్వైశ్యుండును.

సీ. మొగమెత్తకుండినఁ దగిలి వీడియమింద
యనుచుఁ జేతులువట్టి యదుముకొనును
జూడ కూరకయున్న సుద్దు లేమందువు
చెప్పుమంచును మీఁదఁ జేయివేయుఁ
బలుక కూరకయున్న బాపులే నీవలెఁ
బండుకోరాదని పట్టుఁ జెయ్యిఁ

గదియ కూరకయున్నఁ జదువులు చదువుచు
నిది మేలుకాదని యెత్తుకొనును
గన్నుమూసిన పొట్టిరాగాలు సేయు
నదరిపడి మిన్న కేనియు నావులించు
నిదురవోనీఁడు మేల్కని నిలువనీఁడు
వెలికి నేఁగిన వానును వెంట నరుగు.

క. నిలుకాలనిలువనీయక
కలుపాత్ముఁడు బాధపెట్టఁగా విధి నాత్మన్
బలుమాఱు దూఱుఁ గోమటి
కొలయెక్కడ గలిగెనంచుఁగుందుచునాత్మన్.

సీ. మందులు పెట్టితో మఱగి మాపటినుండి
గుండె దీసినదనుఁ గొంతతడవు
పైత్యంబుగానోపు బగబగమనుచునో
కొలుపుచున్నది యను కొంతతడవు
తలనొప్పి ఘనమోరి తల యారదోయని
కూఁతలు పెట్టును గొంతతడవు
కనుదృష్టి దాఁకఁబోలును నాకు నని యావు
లింతలు పెట్టును గొంతతడవు

కడుపులోనంటుసొంటేమొ వడిగ నిపుడు
కుట్టుచున్నది యనుచుండుఁ గొంతతడవు
తివిరి దయ్యంబు పట్టెనో దేహమునకు
గుణముగా దనుచుండును గొంతతడవు.

క. పుటపాకంబగు వేదన
నెటువలె సైరింపవచ్చు హృదయేశ్వరు గాఁ
గిటు సౌఖ్యజలధిలోపల
నటుయింతయుఁదెలియ నోలలాడక యున్నన్.

క. బెడిదమగు విరహవేదన
వడివేగగ వీనిచేత బాధయు నయ్యెఁ
వడి గోరుచుట్టుమీఁదను
నడరఁగ రోఁకంటిపోటు ననుచందమునన్.

క. అసియాడెడు నెన్నడుమును
వసివాడిన దేహలతయు వాడినఱెప్పల్
వెనలాలకించువీనులు
కనుగందిన నెమ్మనంబుఁ గదురగ నంతన్.

క. అలుగుచు నలుగుచు గలఁగుచు
నలికుంతల వానిబాధ నటువడుచుండెఁ

పులిచేత చిక్కువడి మదిఁ
గొలుపక పొరలాడు జింకకొదమయుఁబోలెన్.

వ. ఇట్లు పుష్పసుగంధి వేగించుచుండె నంత
నక్కడ సుశీలుండును జని మలహణుం గనుం
గొని మదనసేనయాడిన కర్ణకఠోర వాక్యంబు
లించుకించుక సూచించిన నతండు నిట్టూర్పు
నిగుడించి యిట్లనియె.

సీ. ఏనేల చదివితి నెలదీగెబోఁడితోఁ
గవగూడి చదువెల్లఁ గడమలేక
చదువుదుఁగాకేమి జలజాస్య దానేల
నాతోడునీడయై నడవఁ దొడఁగె
నడచుఁగాకేమి నా నయనచకోరంబు
లిందుబింబాస్యపై నేలవ్రాలె
వ్రాలెఁ గాకేమి యావనితకు నాకును
హృదయంబు లవియేల నేకమయ్యె
అయ్యె నైనను గాకేమి యలమృగాక్షి
కకట, మెలప్రాయ మదియేలయలముకొనియె,
నలముకొన్నను గాకేమి చెలియ నన్నుఁ
బాతకపుదైవ మిట్లేల పాయఁజేసె.

సీ. కానంగ గలదొకో కమలాయతాక్షిని
గలలోననైనను గన్నులార
నానంగఁ గలదొకో హంసేంద్రగామిని
చనుదోయి యురమునఁ జాదుకొనుచుఁ
గ్రోలంగఁ గలదొకో గురునీలకుంతల
యధరామృతము చవు లాత్మఁ దనియ
భావింపఁ గలదొకో భామాలలామతో
నసమానరతికౌశలానుభవము

వినఁగఁ గలదొకొ యొకనాఁడు వీనులలరఁ
దరుణి మును బోలె శంభుగీతములు పాడ
నిలువఁ గలదొకొ యొకనాఁడు నెలఁతఁ గూడి
లీల మెఱయంగ నంగజకేళిఁ దేల.

సీ. అంగనమధురోక్తు లాలకించినఁ గాని
వీను లన్యులమాట వినఁగ రోయు
వెలఁదివిలాసంబు వీక్షింపనే కాని
చూడ్కు లన్యంబును జూడ రోయుఁ
గలకంఠి తనువల్లిఁ గౌఁగిలింపనె కాని
తనువన్యకాంతల దాయ రోయు

జలజాక్షి కెమ్మోవి చవి గానని కొన్న
జిహ్వా యన్యంబు రుచిఁగనదోయుఁ
జిత్త మన్యుఁ గలనైనఁ జేరదోయుఁ
గోర్కు లన్యంబు లెవ్వియుఁ గోరదోయుఁ
దలఁపు లన్యంబు లెవ్వియుఁ దాఁకదోయుఁ
గలదకో సుమగంధిని గలయ నాకు.

క. వనిత నెడబాయఁజాలక
తనువున నిముకొన్న శివుఁడు తా సర్వజ్ఞుం
డనయము నోఁచుటలేనృపులు
తనవలెనే సేయుదునికఁ దగవా తరుణున్.

గీ. పొందికిని నాకుఁ బొందులు నేఁడు సేసి
ప్రాణములు వేఱుచేసెను బాపజాతి
బ్రహ్మ యిరువురి తనువులుఁ బ్రాణములను
నేకముగఁ జేయఁడాయె నిం కేమి గాద.

క. వేడుకఁ బుష్పసుగంధిని
గూడుండేనాళ్లవలెను గొనకొని మాన్మథ
గూడుకొనె నొక్కలెక్కను
నీడుగ నలతమ్మిచూలి యీ దివసంబుల్.

ఉ. చొక్కపు ముద్దునెమ్మొగము
సోగమెఱుంగును నోరచూపులున్
జక్కని గుబ్బచన్నులును
జెల్వగు నీవరరూపవైభవం
బక్కట నామనోంబుజము
నంటె సమస్తము డించి యొంటి నీ
వెక్కడనున్నదో సప్ప మ్మ
గేటుణా, పుష్పసుగంధి, చెప్పవే.

గీ. కన్ను విచ్చినపుడు కాన్పింతు మనసునఁ
గన్నుమూయ నెదుటఁ గబలకుండు
పట్టఁ జిక్కవదవు ప్రాణేశ్వరీ, యింత
యింద్రజాలవిద్య యెఱిఁగితెట్లు.

సీ. నీముద్దుమాటలు నిరతంబు వినఁగోరి
తవిలి నావీనులు తపము సేయు
నీగుబ్బచన్నులు నెమ్మిఁ గౌఁగిటఁ జేర్పఁ
దవిలి నాహృదయంబు తపము సేయుఁ
జక్కనినీమోవిచవి యానఁగాఁగోరి
తవిలి నానాలుక తపము సేయు

నీమోహనాకృతి నిరతంబుఁ జూడంగఁ
దవిలి నాకన్నులు తపము సేయు
నీవిలాసంబు నాయాత్మ నెలవుకొల్పి
తలఁపులన్నియు నినుఁగోరి తపము సేయు
బ్రాణములకును బ్రాణమై పరగు నీవు
ఉవిద, నినుఁబాసి యెబ్భంగి నోర్చువాఁడ.

బడబాగ్ని

సీ. అంబుధి దావాగ్నికైన నోర్చునుగాని
యోర్వలేదు నదీవియోగమునకు
నబ్జారి రాహువుకైన నోర్చును గాని
యోర్వఁడు తారావియోగమునకు
హరుఁడు హాలహలాగ్నికైన నోర్చునుగాని
యోర్వఁడు గౌరీవియోగమునకు
నభ్రంబు పిడుగులకైన నోర్చునుగాని
యోర్వలేదు తటిద్వియోగమునకు
నతనుఁ డీశ్వరునయనాగ్నికైన నోర్చుఁ
గాని యోర్వఁడు రతివియోగంబునకును
విశ్వభయదోగ్ర నిర్వక్ర విరహవహ్ని
నువిద నినుఁబాసి యెభంగి నోర్చువాఁడ.

ఉ. జక్కవ లుక్కుదక్క జల
 జంబులు స్రుక్కఁ జకోరరాజియు
న్నెక్క వియోగు లుక్క తటి
 నీశుఁడు నిక్క మనోజు పంతముల్
దక్క ముదంబు కెక్కఁ గుము
 దంబులు చొక్కఁ దమంబు మక్క నా
చుక్కల ఱేఁడు వేఁడిమి చె
 చూపెఁగదే వడిఁ బ్రాణనాయికా!

ఉ. హాలహాలంబు గ్రమ్మఱ ను
 దగ్రతఁ బుట్టెనో చండభానుఁ డా
భీలత నన్నిమూర్తులను
 భీకరభంగిని గాయఁ జొచ్చెనో
గాలుని తీవ్రమౌ ప్రళయ
 కాలమహానల మేఁగుదెంచెనో
ఓలిమిఁ జంద్రరోచు లిటు
 లుండునె చూడ్కికిఁ బ్రాణనాయికా!

చ. ముదిరినసాంద్రచంద్రికలు
 మొత్తపుచంచుపుటంబులందిడిక్

గుదిలిచి చించి చీఱి కడుఁ

గ్రొవ్విన వెన్నెలగుజ్జు ముద్దులన్

ముదితల కందియిచ్చుచుఁ బ్ర

మోదము నొందెడు నాచకోరముల్

కదిసిన నీదుకన్నుల వి

కాసము దోఁచెను బ్రాణనాయికా!

ఉ. వాలికలై మనోజభవు

వాలికలై సరసాలిచారు ధ్రు

క్కేలికలై చకోరముల

కేలికలై కమలాలిహల్లకో

న్మాలికలై సుగంధవన

మాలికలైన భవన్మనోజ్ఞ దృ

గ్జాలికలీనఁ జేసి మది

జాలిక మాన్పుము ప్రాణనాయికా!

ఉ. ఇక్కలి దక్క నిక్క మెఱుఁ

గెక్కి మొగెక్కి బిగెక్కి మిక్కిలిన్

గ్రిక్కిరి సొక్కుమానమయి

గ్రిక్కినఁ బక్కున విచ్చునోయనన్

ఎక్కటి లుక్కుమీఱి తగు
బింకపుసీచనుదోయి మాటునన్
జిక్కిన నేమొకాని మఱు
చేఁ బడరాదికఁ బ్రాణనాయికా!

చ. వెర వికఁ నేది నాకకట!
వీఁడె మనోభవుఁ డేగుదెంచె వి
స్ఫురదళిశింజనీవికచ
సూనశిలీకధనుఃపికావళీ
వరకలకంఠకాహళర
వస్ఫుటకంపిత భూర్భువస్సువ
శ్చరుఁడగుచున్ బ్రతాపమున
సల్పెడిదేమికఁ బ్రాణనాయికా!

ఉ. ఎక్కడ నేదరింతు నిఁక
నేవగఁ బట్టుదుఁ బ్రాణవాయువుల్
చిక్కితి మన్మథాగ్నిఁ గడుఁ
జేసెడి దే మిఁకఁ గంబుకంఠి, యో
చక్కనికీరవాణి, జల
జాతవిలోచన, పుష్పగంధి నే.

చక్కటినున్న దాసపు ని
జంబుగ నా కెఱుంగంగఁ జెప్పవే.

ఉ. నన్నెడఁబాయఁజాల వొక
నాఁటికిఁ గంటికి ఱెప్పకైనదిఁక
గ్రన్ననఁ గప్పుకొందు విసె
కంతుని బారిని దూరఁజక్కితిఁక
సన్న యెఱింగి మున్న రతిఁ
జల్లనితీయని ముద్దుకౌఁగిలిం
కెన్నఁడు నాకు నిచ్చెదు మ్మృ
గేక్షణా, పుష్పసుగంధి, చెప్పవే.

వ. అని విరహావేదనం బొంగిలి పొగిలి మున్ను పుష్ప
సుగంధియు దానుం గూడియుండెడు నుద్యా
నవనంబులోపలికి నరిగి యిట్లనియె.

సీ. హరిణంబ, కానవే హరిణాయతాక్షిని
మధుపంబ, కానవే మధుపవేణి
హంసంబ, కానవే హంసేంద్రగామినిఁ
బులినంబ, కానవే పులినజఘనఁ
గలకంఠ, కానవే కలకంఠకంఠిని
గిసలయ, కానవే కిసలయోష్ఠి

నవలత, కానవే నవలతాతన్వినిఁ
    గీరంబ, కానవే కీరవాణిఁ
గానవే రంభ, రంభోరుకాండయుగళిఁ
చక్రవాకంబ, కానవే చక్రకుచనుఁ
బుష్పవనవాటి, కానవే పుష్పగంధిఁ
జందురుఁడ, కానవే పూర్ణచంద్రముఖిని.

సీ. విను సుధాకరుఁడవు విష మేల కురిసెదు
    చందమా నీకిది చందమామ,
శీతాంశుఁడనుపేరు చెఱిచి నిప్పులు గ్రక్కఁ
    జందమా నీ కిది చందమామ
కువలయాప్తుఁడవయ్యుఁ దవిలి పాంథుల నేఁపఁ
    జందమా నీకిది చందమామ
శివునకు నవతంసమవు మఱుఁగూడంగఁ
    జందమా నీకిది చందమామ
విబుధులను బ్రోచుదాతవు వినుము నీవు
సుద్దములు బద్ధములు గావు సుద్దులెల్ల
నఖిలకళలందుఁ బ్రోడవైనట్టి నీకుఁ
జందమా హింసగావింపఁ జందమామ.

క. అచ్చిన ప్రియసతిఁ బాసిటు
వెచ్చుచునున్నట్టి నాకు వేఁడిమిఁ జూపక
వచ్చిన చోటికి వచ్చెదు
నిచ్చో ఫలమేమి నీకు నిందుఁడ యనుచున్.

వ. అని మలహాణుండు దుఃఖావేశంబున;

క. కలయుంగఁ గలుగు భాగ్యము
కలుగుట దుర్లభము చూడఁగల్గిన యేనిక్
గలసినయంతయ లేదా
వెలఁదుక నీమాటలైన విన్నం జాలున్.

వ. అనుచు మదనోన్మాదంబున మలహాణుండు "కామాంధో ఒపి నపశ్యతి" యనియెడుం గావునఁ దనప్రియురాలిం దలంచుకొని పుష్ప సుగంధియున్న మేడ సమీపంబునకుఁ జను దెంచి నిలిచి నాయికమాట లాలకించుచుండె. అంత నప్పొలంతియు మలహాణుం దలంచి యంతఃపరితాపంబు వారింప నుపాయంబు లేక యెంతయు.

సీ. ప్రేమతోఁ బ్రియుఁడు చెప్పినగీతము ల్వాడి
యడరి డగ్గుత్తికపడి నిలుచును
సోమార్ధధరువిూఁది చూర్ణికల్ చదువుచు
హా ప్రాణనాయక, యని తలంచు
జంత్రంబు మూఁపుచు జాగులే వల్లభ,
నినుఁబోల నెవ్వరు నెనయ రనునుఁ
దానమానములకుఁ దలఁచూఁచి మఱహాణా,
యెఱుఁగుదుగా నీవు నించుకనును
సుదతి ప్రాణేశు లోఁచూడ్కిఁజూచి పొక్కి
బయలుఁ గౌఁగిట నిఱియించుఁ బరవశమున
నధరసుధఁగ్రోఁగి పోవంగఁ గలఁగి కలఁగి
యెందు నున్నాఁడవో నన్ను నిచట నొంటి
డించఁదగవౌనె ప్రాణేశ, యంచు వగచు.

సీ. అతనిసుద్దులు ప్రేమ నందంద తలపెట్టు
నతఁడు దిద్దినచిల్క నడుగు మాట
లతఁడు చెప్పిన కత లక్కిలి వచియించు
నతనికై వడిఁ బాట లడరిపాడు
నతఁ డాడునరసోక్తు లల్లనఁ బచరించు
నతనిగుణంబులె యభినుతించు

నతన్నిఁ గూడాడిన యచ్చోటులే యెంచు
నతనిభావమె తనయాత్మనించు
నతఁడుఁ దానును ముట్టిన యట్టిమతులు
ముట్టి తలఁచూఁచి తనుఁదానె తిట్టుకొనుచుఁ
జెలఁగి యాతఁడు దానును గలయు భావ
మంత భావించి శంకరా, యని తలంచు.

సీ. వెలఁది నిట్టూర్పులు వెలికిఁ బైపడనీక
పూబంతిమీఁద నేర్పున వహించు
గ్రుక్కుచుఁ గన్నీళ్లు కొలుకులఁ గ్రమ్మఁగ
నలుసు సోఁకినదని పులిమి తుడుచుఁ
దనువల్లి కాఁకఁ గ్రాఁగినపాన్పు క్రొవ్విరుల్
కనుపడనీయక వెనుకఁ ద్రోయు
నదలని తాపాగ్ని నడచల్లు మరుజెట్ట
పొరిఁబొరిఁ ద్రిప్పఁ గప్పురపుసురటి
ప్రాణవిభు నాత్మ భావించుఁ బలవరించు
వెలికిఁ జను నిండువెన్నెల వేఁడికంత
నులికి లోఁజను నందును నుండలేక
పొగిలి వగఁబొంది మదిఁగుంది పుష్పగంధి.

క. ఇందునిచే నొడలుడుకన్
గుందును వెలి లోన మాడుకొ అవులచూడన్
ఎందు సహింపదు దైవము
ముందఱనుయి వెనుక బొంద మొగిననుటయ్యెన్.

క. ఈవేళ మత్ప్రియుండగు
జీవితపతి మోముఁజూడఁ జేకుఱెనేనిన్
దైవంబు కరుణ నాపై
నేవిధమునఁ జాలఁగల్గు టెఱుఁగఁగ వచ్చున్.

గీ. చంద్రకాంతపు గిండి వాసనజలంబుఁ
గొనుచు వాకిటి కరుదెంచి కువలయాక్షి
వెడఁదకన్నులుఁ బెదవులుఁ దడుపుకొనుచు
నుమ్మలిక నొయ్యఁ బుక్కిలించుమియుటయును.

గీ. దద్దరముచేత నాచులోఁ దమ్మివిరిని
నున్న మెలతేఁటిపైఁ దేనె యొలికినట్లు
మలహాణునిమీఁదఁ బడియె నాజలకణములు
మదనసంతాపవహ్నికి మాటుదోఁప.

వ. అప్పుడు మలహాణుండు శివస్మరణంబు నేసి
తనలో నిట్లనియె.

క. కన్నప పుక్కిటిసీటఁ
గన్నప కీర్తిల్లఁ బాసెఁ గటకట, నేఁడీ
కన్నియ యధరామృతమును
గ్రన్ననగాఁ గవయుకతన గౌరీశునకున్.

గీ. అనిన పలుకు చెవుల నాలించి ప్రాణేశుఁ
డౌట మొఱఁగి యొయ్య నతనిఁగదిసి
యెట్టు వచ్చితిచటి కీవేళ యనుచును
ముదము భయము మదిని ముడివడంగ.

గీ. బిగియఁ గౌఁగిలించి బింబాధరము చవు
లిచ్చి యిచ్చి క్రోలి యిచ్చ వగచి
ప్రాణనాథ, నీకుఁ బాడియె యొక్కఁడ
విట్టు లరుగుదెంచు టెఱిఁగి మఱియు.

సీ. గ్రక్కునఁ దలవరుల్ గని పట్టుకొనిరేని
నరయు నాదోష మెవ్వారికిఁ దగులుఁ
బఱతేర నచ్చుటఁ బాము దే లంటిన
నాహత్య యెవ్వారి కతిశయిల్లు
మీతల్లిదండ్రు లోమియుఁ బుత్రశోకాగ్నిఁ
గన నది యెవ్వారి కొని మునుంగుఁ

గాపలివార లోక్కంత యెఱింగిస
నాడిక యెవ్వారి కతిశయిల్లు
సడుమ నవకార్యమేమైనఁ బొడమనేని
నట్టి కింకయు నెవ్వారిఁ జుట్టుకొనును
నెఱియ సకలంబుఁ దెలిసిన నిపుణమతివి
యకట పఱచుట ప్రాణేశ, యర్హమగునె?

ఉ. నీచెల్వంబును నీవిలాసము మఱిన్
నీధైర్యగాంభీర్యముల్
నీచాతుర్యము నీగుణాంకమహిమల్
నీపెంపునుం జూడకే
ప్రాచుర్యంబును బోవనాడితివి యీ
పాపంబు ప్రాణేశ, నా
కేచందంబునఁ బాసిపోవు నకటా!
యెన్నేనిజన్మంబులన్.

వ. అని దుఃఖావేశంబునఁ బొగులుచు:

క. కడుఁ గాకలీస్వరంబున
విడువక యొయ్యొయ్యనవల వెక్కుచు నేడ్చెన్.

కడవలను గ్రుమ్మరించిన
వడువునఁ గన్నీరు మేన వఱదై పాఱెన్.

క. సూనశరవహ్నిఁ గ్రాఁగుచు
మేనంతయుఁ బలుకఁ బాఱి మిగులఁ గృశించెన్
నానోముఫలము లిట్టివి
ప్రాణేశ్వర, నిన్ను నేచఁ బాలయితిఁగదే.

గీ. కుటిల వర్తనంపుఁగులమున జన్మించి
చెడుగులకును బుద్ధి చెప్పఁగాని
పుణ్యనిధివి నిన్నుఁ బొందొందుభాగ్యంబు
నాలి దైవమేల నాకు నిచ్చు?

క. వఱదం బడిపోయెడు సతి
కురవడియు న్నొగులుమాన్ప నోపున తాన
త్తెఱఁగున వీరలచేఁ బడి
యుఱక నినుం బాసి నొగులుచుండఁగవలసెన్.

క. వ్యాళీవిషదంష్ట్రోగ్ర
జ్వాలల నయిదోడులగుచు జనియించిన దు
శ్శీలల వేశ్యామాతల
నేలా పుట్టించె నజుఁడు నెఱుఁగఁడు సుమ్మీ!

సీ. గుల్లాల నూరక కొండగాఁ జేయును
    నీవన్న నెంతయుఁ జావ నలుగుఁ
బలుగాకులను గన్నఁ బ్రాణంబు లొసఁగును
    నినుఁ జూచి నేనియుఁ గనలిపడును
హీనుల కెంతయు హిత మాచరించును
    నీపట్టు కన్నంతఁ ద్రోపుసేయుఁ
జెడుగులఁగన్నను శిరసావహించును
    నీవారమన్నను నిలువనీదు
వినుము యలవోక నీపేరు విన్నమాత్ర
రాఁజుచుండును మోము నిరంతరంబుఁ
జిత్త మలరంగ నీపను జేయునట్టి
భాగ్య మబ్బునె పరమనిర్భాగ్యులకును.

సీ. కడముట్టఁ దల్లిచేఁ గసికోఁతలే కాని
    యొకనాఁడు హాయిని నుండలేదు
పొన్నిండ్లఁ బడిపంచఁ బొగులంగనే కాని
    యొకనాఁడు నినుఁగూడి యుండలేదు
నరకరలును వట్టి కక్కసంబులె కాని
    యొకనాఁడు నుడుకారి యుండలేదు

ఎవ్వారు విందురో యిది యననేకాని
యొకనాఁడు నిశ్చింత నుండలేదు
నీవు నాకయి యాహార నిద్ర లుడిగి
యుండుమన్నట్టి చోటనె యుండియుండి
చిక్కనరమైతి వేమని చెప్పఁదాన
నిట్టిదశకును మన కింక నేది తెరువు.

క. వచ్చెద నే నీవెంటను
నెచ్చోటికినైనఁ గొంచు నేఁగుము లేదా
యిచ్చట నేమట నేయుము
పచ్చనివిలుకానిబారిఁ బడఁజాలఁ జుమీ.

వ. అనుటయు మలహాణుం డిట్లనియె.

గీ. వెజ్జు బమ్మరించువిధమున నాకును
బుద్ధి చెప్పి నీవు పొగులఁ దగునె
రూఢి వెట్టి దిరిగ రోఁకలిఁ దలఁజుట్టు
మనిన చందమయ్యె నంబుజాక్షి!

వ. అనుటయు నెట్టకేలకు ధైర్యంబుఁ దెచ్చుకొని
యరుణోదయంబునఁ ద్రిపురాంతకుని గుడికి
నృత్యంబు సలుప నేను వచ్చెద నచ్చట నుండు

మని నీవును నేనును దానికిఁ దగిన తెఱంగు
చూచుకొందమని మలహాణు నంపి తానును
గ్రమ్మర వచ్చునెడ నటమున్న యవ్వైశ్యుం
డును.

గీ. కౌఁగిలింపలేదు కడువేడ్కఁ గెమ్మోవి
యానలేదు రతికిఁ బూనలేదు
సుదతివలన వట్టిసుద్దులు ముద్దులు
గతులు గితులుఁ జాలుఁగాని యనుచు.

క. వ్యర్థఁ దల్పుగడియ పెట్టుకొ
శిథిలాత్ముఁడు దాసితోడఁ జెనకుచునుండెన్
క్షుధనొందినట్టి పిల్లికి
విధిమూడిన యెల్క లేదె వెదకిన నైనన్.

వ. ఇట్లున్న యవ్వైశ్యుని నెళవునం జూచి రోయు
చుఁ గవాటబంధనంబు సేయించి విలాసినిం
గావలిం బెట్టి కృతస్నాతయై వివిధభూషణ
భూషితాంగి యయ్యె నంత.

క. తారాగణపరివారము
తారాగిరిరాజు వెంట దండుకుఁ బనుపన్

చీరికి దరుబోయి నగరు
తోరంబై వేగుఁజుక్క తూర్పునఁ బొడిచెన్.

+ సీ. ఇంద్రు డంబుధిఁ బైఁడియుస్సుగొల్మిని వెట్టి
కరఁగించు కరువుముఖం బనంగ
నైరావతంబున కలికభాగంబునఁ
బెట్టిన జేగురుబొట్టనంగ
నె....................నిర్మించి మించిన
కరమొప్పు పసిఁడిపళ్లెర మనంగ
....
నుదయగిరిమీఁద నప్సరోయువతు లిడిన
నిద్దమైయొప్పు కుంకుమముద్ద యనఁగఁ
బ్రాగ్వధూమణి సొమ్ముల బరణియనఁగఁ
దరణి యుదయించె సుప్రభాసరణి మెఱయ. ×

వ. అంత మేళంబులవారితోడఁ బుష్పసుగంధి త్రిపురాంతకదేవుని గుడికిఁజని నృత్యగీతవాద్యంబులు సలిపి పరిజనంబులం బదండని మాహాణుం బిలుచుకొని గర్భద్వారంబున నిలిచి యద్దేవునిం జూచి యిట్లనియె.

సీ. ముక్కంటి భక్తుల ముంగిటిపెన్నిధి
చిత్తజవైరి సంజీవికరణి
పురదైత్యలోకసంహారుఁడు సిద్ధరసంబు
బాలచంద్రధరుండు పరుసవేది
శ్రీపార్వతీశుండు చింతామణిశ్రేణి
కుండలికటకుండు కొంగుపసిఁడి
రుద్రుండు దక్షిణరోహణశైలంబు
ఖండేందుమౌళి బంగారుకొండ
యసమనేత్రుండు నింకని యమృతజలధి
కాలకంఠుండు చేరువ కల్పశాఖి
విశ్వనాథుండు మనపాలి వేల్పుటావు
తలఁపు మిప్పుడు కామితార్థములు గల్గు.

క. శతధృతిశతమఖముఖ్యుల
కతిదుర్లభుఁ డెన్నిచూడ ననవరతంబున్
మతిఁదలఁపఁగ సద్భక్తుల
కతిసులభుఁడు దేవదేవుఁ డభవుఁడు జగతిన్.

క. ఇల బాణమయూరాదుల
కలరెన్ గోర్కులు కవిత్వమందునె కాదా

వలనగు గవితాతత్త్వము
వలనంబడయంగరాని వస్తువు గలదే.

క. పరిమళములలోఁ గస్తురి
తరువులలోఁ జందనంబు దైవంబులలోఁ
బరమేశుఁడు విద్యలలో
సరయంగాఁ గవిత యెక్కుడగునని రార్యుల్.

క. మాటలె ధనములమూటలు
మాటలె భువనైకముఖ్యమంత్రౌషధముల్
మాటలె ముక్తికి నెలవులు
మాటల నొనఁగూర్చి చెప్ప మతమదియైనన్.

సీ. ప్రకటింప మేకపెంట్రుక లింగమనికొల్వఁ
గోర్కి లీయఁడె కాటకోటనికిని
బ్రమదంబుతోడఁ గుంచము లింగమని కొల్వ
(?) గోప్రియవానికి గోర్కులీడె
లీలమై సతిచన్ను లింగమంచు భజింప
నోడయునంబికి నీఁడె యడుగు కోర్కి
తమకంబునను సైకతము లింగమని కొల్వ
నిచ్చఁగోరిక లీఁడె యింద్రజునకు

నిముసమాత్రంబు శివునిపై నిలుపుదృష్టి
తలఁపు లితరంబులందునుఁ దగులనీకు
మించుదళుకొత్తఁ గ్రొత్తయై మెఱుఁగుఁగవిత
చెప్పి సర్వేశు సన్నిధిసేయు మనిన.

క. తరుణీ, నామన సెంతయు
నరయఁగ నీమీఁదఁ దగిలి యన్యంబులపై
నరనిముసమైన నిల్వదు
వెఱవెయ్యదియనినఁబలికె వెలఁదుక మఱియున్.

క. చనుఁగవ వీపున నానుక
నినుఁబాయక కౌఁగిలించి నేనుండెద నీ
వెనుకను నిశ్చల మతివై
కొనియాడుము శంభుఁ గోర్కెఁ గొనసాగంగాన్.

చ. అటువలె నంటివేని జల
జానన, యేనును నాదిభోగిరా
ట్కటకు నుమాకళత్రు శితి
కంధరు సన్నుతిచేసి నీదు ముం
దట నట మెచ్చు చేకొనియె
దఁ విను నావుడు నింతి యట్ల కౌఁ

గిటుఁ గదియించె భక్తిఁ బలి
కించె శివుఁ నుతియించె నాతఁడున్.

చ. తరుణికచంబు క్రొవ్విరుల
తావికిఁ జొక్కిన తేఁటి యట్ల శం
కరుఁ డిలఁ జేఁటియో యనుచుఁ
గామిని చెల్పుట కంధి క (?)
ర్బురనిభకంధరాయ సుర
పూజితపాదపయోరుహాయ భా
స్కరశశిలోచనాయ పుర
సంహరణాయ నమోనమో యనన్.

సీ. జడముడి దోలఁకాడు జాహ్నవీనదితోడ
మే నగమున నున్న మెలఁత తోడ
ప్రక్కలఁ బ్రణుతించు ప్రమథవర్గముతోడ
జయవెట్టు దేవతాసమితితోడ
బంగరెడు బ్రహ్మలపునుకపేరులతోడ
నటన మిన్నందిన నందితోడ
గాలిచే నల్లనఁ గదలుసొమ్ములతోడఁ
బులితోలుపట్టు దువ్వలువ తోడఁ

బాలుపుమిగిలిన వలపు విభూతితోడ
మహిమ దళుకొత్తు రుద్రాక్షమణులతోడఁ
గ్రమ్మునొదల చంద్రఖండమ్ముతోడ
నమరి సర్వేశ్వరుండు ప్రత్యక్షమయ్యె.

క. మెచ్చితి మలహణ, కోరిక
లిచ్చెద నేమైన నడుగు మిహపరములలో
నిచ్చకు వచ్చిన విప్రుడు
నచ్చిన నెచ్చెలివి నీవు నా కెన్నంగన్.

వ. అనుటయుఁ బునఃపునః ప్రణామంబు లాచ
రించి యిట్లనియె:

సీ. పూజింతుఁ బుంగవపుంగవకేతను
నర్చింతు మారుతాహారహారు
వర్ణింతు నాత్మీయ వామాంగ వామాంగు
భజియింతు నిర్జితబాణబాణు
వినుతింతు శరశుభ్రవిగ్రహావిగ్రహు
భావింతు శతకోటిభానుభాను
నుతియింతుఁ బదపద్మనతజంభభంజను
మది సంస్మరింపుదు మారమారు

నంతకాంతకు నేప్రొద్దు నాశ్రయింతుఁ
గరము వేడ్క నుపాసింతు శరధిశరధి
లీల సేవింతు హరినీలనీలకంఠు
నెలమి నినుఁ గొల్తు భువనత్రయీశు నీశు.

క. భేశ వృషభేశ కాశా
కాశధునీసుప్రకాశ గౌరాంగునకున్
కేశవనుతునకు నంబర
కేశునకును శరణు నీకు గిరిజాధీశా!

క. పాటలపాటలమకుటుని
శాటునకున్ గలుషజలధిజంఝాటునకున్
శాటీకృతమదకరటిని
శాటనవచర్మునకును శరణము నీకున్.

క. ఖండశశిఖండమౌళికి
నండజకేతనమదాండ జాండావళికిన్ (?)
కుండలిపరివృత్తవిలస
త్కుండలికిని శరణు నిఖిలగురునకు నీకున్

క. ఈపుష్పగంధిఁ గూడుక
యేప్రొద్దును ప్రమథవరుల నీక్షింపుచు నీ

శ్రీపాదపంకజంబులు
నేపారఁగఁ గొల్చుభాగ్య మీవే నార్యా.

వ. అనుటయు నద్దేవదేవుం డతనిం గారవించి యభీష్టంబు లొసంగి సజ్జనకజనయిత్రులకుఁ బుష్పగంధి జననికిఁ గేలికీరంబునకుఁ గైవల్యం బొసంగి యీసచ్చరిత్రంబు విన్నవారలకు భోగమోక్షేష్టార్థంబులు గలుగంజేయుచుఁ బార్వతీ సమేతుండై పరమేశ్వరుండు ప్రమథగణంబులు గొలువ రజతాచలంబున కేఁగి వినోదించుచుండె నంత:

క. ఈమహాణచారిత్రముఁ
ప్రేమంబున వ్రాయఁజదువఁ బేర్కొనుమనుజుల్
కామితసుపుత్రపౌత్ర
శ్రీమహితైశ్వర్యములను జెందుదు రర్థిన్.

ఉ. సుందరధీర ధీరకవి
మానితనిర్మలకీర్తిమల్లికా
సుందరకంద, కందళిత
శుద్ధమనఃకృతపార్వతీశ దై

నందిసపూజనస్తవ జ
నస్తవనీయదయాకులాశయా
స్పందితదివ్యముఖ్యగుణ
బంధుర బంధురమావిధాయకా.

క. రామామాత్యకుమారక
సోమాంబాగర్భసింధుసురుచిరసోమా
రామాజనమానసబతి
కామాధవ విస్సమాంబికాప్రాణేశా!

మాలినీ. శరధినిభగభీరా శత్రుగర్వాపహారా
నిరుపమగుణహారా నీతిమార్గప్రచారా
పరిజనపరిచారా బంధురశ్రీవిహారా
సురగిరివరధీరా సోమమాంబాకుమారా.

గద్యము

ఇది శ్రీమత్సకలసుకవిమిత్ర సోమయామా
త్యపుత్త్ర సరసకవితాధుర్య యెఱ్ఱయనార్య
ప్రణీతం బైన మలహణచరిత్రం బను మహా
ప్రబంధంబునందు సర్వంబును దృతీయా
శ్వాసము.

CENTRAL LIBRARY